JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 278 28 గురువారం మే 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# గ్రైనేట్ కంపెనీలలో ఇడి సోదాలు

జనసైన్యం సిటి

కరీంనగర్ జిల్లాలోని పలు గ్రానైట్ సంస్థలలో కేంద్ర దర్యాప్తు విభాగానికి చెందిన అధికారుల బృందాలు సోదాలు చేస్తున్నట్టుగా ప్రచారం జరుగుతోంది. ఈ నెల 21న ఆసిఫ్ నగర్ కు చెందిన శ్రీకాంత్ దాసరి అనే వ్యక్తిని డీజీజీఐ అధికారులు అరెస్ట్ చేశారు. గ్రానైట్ పరిశ్రమల నుండి హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు తరలిస్తున్న ప్లేట్లకు సంబంధించిన 18 శాతం జీఎస్టీ ఎగవేస్తున్నారని గుర్తించారు. రూ. వంద కోట్ల విలువైన గ్రానైట్ తరలించిన విషయంలో రూ. 16 కోట్ల వరకు జీఎస్టీ చెల్లించకుండా నకిలీ ఇన్వాయిసులు, నకిలీ వే బిల్లులు వినియోగిస్తున్నారని గుర్తించారు. ఈ వ్యవహారానికి బాధ్యుడైన శ్రీకాంత్ ను అరెస్ట్ చేసి హైదరాబాద్ నాంపల్లి ఆర్థిక నేరాల కోర్టులో హాజరు పరిచారు. అయితే పరిశ్రమల నుండి తరలిస్తున్న గ్రానైట్ కు జీఎస్టీ ఎగవేసిన అంశంపై విచారించేందుకు డీజీజీఐ




అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు రంగంలోకి దిగినట్టుగా తెలుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించాల్సిన జీఎస్టీని ఎగవేస్తూ భారీ మొత్తంలో నగదును దారి మళ్లించారన్న కోణంలో విచారిస్తున్నట్టుగా సమాచారం.

అరెస్ట్ చేసిన నేపథ్యంలోనే డీజీజీఐ అధికారులు జీఎస్టీ ఎగవేత అంశంపై దర్యాప్తు చేస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగానే సంబంధిత విభాగానికి చెందిన అధికారుల బృందం కరీంనగర్ లో పర్యటిస్తున్నట్టుగా తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వడ్ల పైసలన్నీ కేంద్రమే ఇస్తుంటే కొనుగోలు చేయడానికి మీకేం ఇబ్బంది?

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



జనసైన్యం సిటి

కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్ లతో కలిసి బొమ్మకల్ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న బండి సంజయ్.తడిసిన వడ్లను చూపిస్తే వాపోయిన రైతులు.రాష్ట్రంలో వడ్ల కొనుగోలు చేయడానికి అవసరమైన సొమ్మంతా కేంద్రమే ఇస్తుంటే కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న ఇబ్బంది ఏమిటని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. అసలు వడ్లను కొంటారా? లేదా? రైతులను ఎందుకు అరిగోస పెడుతున్నారు? వడ్లు కొనుగోలు చేయడం చేతగాకపోతే అదే విషయాన్ని కేంద్రానికి చెబుతూ సీఎం లేఖ రాయండి. ఆ తరువాత జరిగే పర్యవసానాలను చూసుకుందాం"అని పేర్కొన్నారు. మధ్యాహ్నం కరీంనగర్ పర్యటనలో భాగంగా బొమ్మకల్ ఐకేపీ కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కమార్ వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడారు. వర్షానికి తడిసిన వడ్లను పరిశీలించారు. ఐకేపీ సెంటర్ కు వడ్లను తీసుకొచ్చి నెలరోజులైనా ఇంతవరకు కొనడం లేదని ఈ సందర్భంగా రైతులు వాపోయారు. తాలు, తరుగు పేరుతో క్వింటాలుకు 3 కిలోల చొప్పున కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే...రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, చేతగానితనం వల్లే రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో అరిగోస పడుతున్నారు. ఐకేపీ సెంటర్లన్నీ వడ్లతో నిండిపోయినయ్. నెలన్నర రోజుల నుండి వడ్లను తీసుకొచ్చిన కొనుగోలు కేంద్రాల్లో ఉంచినా కొనే నాథుడే లేకుండా పోయారు. వడ్ల కొనుగోలుపై సమీక్ష కూడా జరపడం లేదు. ప్లాన్ లేదు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతుల గోస చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంటను తీసుకొస్తే... రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల గాలివానకు తడిసి అమ్ముకోవడానికి వీల్లేకుండా వడ్లు తయారైనయ్. రైతు కష్టమంతా నీళ్లపాలువుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం కన్పించడం లేదు. రెండు నెలల నుండి మొత్తుకుంటున్నాం. వడ్ల కొనుగోలును వేగవంతం చేయండి. ఎండలకు అకాల వర్షాలకు రైతులు అల్లాడుతున్నారు. పట్టించుకోవాలని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకున్నా పట్టించుకోవడం లేదు. పైగా పచ్చి అబద్దాలు, పరస్పర విమర్శలతో దాడులు చేయడం వాళ్లకు అలవాటైంది. సరిగ్గా ఈ సీజన్ ఆరంభంలోనే సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమన్నడు. రబీ సీజన్ లో కోటి మెట్రిక్ టన్నుల వడ్లను కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రకటిస్తే, ఇప్పటికే 80 శాతం కొనుగోలు పూర్తయ్యిందని మంత్రులు, సీఎం అంటున్నారు. ఏది నిజం? వారి మధ్యే సమన్వయం లేకపోతే వీళ్లు చెప్పే మాటలను ఎలా నమ్మాలి? ఒకవైపు వడ్ల కొనుగోలు కేంద్రాలవద్ద రైతులు అరిగోస పడుతున్నరు. అకాల వర్షాలు, గాలివాన భీభత్సంతో వడ్లు తడిసిపోయినయ్. కొట్టుకుపోయినయ్. అయినా వాళ్ల ఆధిపత్య పోరుతో రైతులను నిండా ముంచుతున్నారు? ఇంతకంటే దుర్మార్గం ఉందా?

ఇంకా ఆశ్చర్యమేందంటే.... నిన్న సివిల్ సప్లయ్ శాఖ మంత్రి మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా వడ్లకొనుగోలును పూర్తి చేస్తామని ప్రకటించారు. సాధ్యమైతదా? నేను ఈ సందర్భంగా సవాల్ చేస్తున్నా. ఈనెలాఖరులోగా వడ్ల కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తే నేను దేనికైనా సిద్ధమే.

అసలు ఈ ప్రభుత్వానికి ఏ పని చక్కగ చేయడం చేతగావడం లేదు. ఇదేందని ప్రశ్నిస్తే ప్రభుత్వ చేతగాని తనాన్ని కేంద్రంపై నెట్టడం అలవాటైంది. మంచి జరిగితే మా ఘనతే అని జబ్బలు చరుచుకుంటారు. ఇకనైనా వడ్ల కొనుగోలును యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. తడిసిన వడ్లకు తరుగు, తాలు, తేమ లేకుండా కనీస మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయాలి. సన్న, దొడ్డు వడ్లనే తేడా లేకుండా అన్ని రకాల వడ్లకు క్వింటాలుకు 500 చొప్పున బోనస్ చెల్లించాలి. లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అధ్యక్షతన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం.సింగరేణి ఆఫీసులను ధ్వంసం చేయాలని, రైలు పట్టాలని కోసేయాలని, జీఎం ఆఫీసు తగలబెట్టాలంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చెప్పడం దుర్మార్గం. బీఆర్ఎస్ తీరుకు సుమన్ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. బీఆర్ఎస్ చేసే కార్యక్రమాలకు ప్రజలెవరూ రావడం లేదని తేలిపోయింది. విధ్వంసాలతో డబ్బులు వసూలు చేయాలన్నదే బీఆర్ఎస్ లక్ష్యంగా కన్పిస్తోంది. ప్రజాస్వామ్యంలో దాడులు, విధ్వంసాలకు చోటు లేదు. అందరూ ముక్తకంఠంతో ఖండించాలి. తగిన చర్యలు తీసుకోవాలి.

## కిలో మీటర్ కొట్టుకుపోయిన రేకులు..!



**జనసైన్యం సిటి**
కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం చీమలకుంటపల్లిలో మంగళవారం రాత్రి వీచిన ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. గ్రామానికి చెందిన బామాండ్ల రజిత-మల్లేష్, బామాండ్ల చంద్రయ్య -వీరమల్లయ్యకు చెందిన ఇళ్ల రేకులు భారీ గాలులకు ఎగిరిపడి కిలోమీటర్ల దూరం వరకు కొట్టుకుపోయాయి. ఇళ్లలోని సామగ్రి దెబ్బతినడంతో బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. అధికారులు వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంటున్నారు.

## పచ్చి అబద్ధాలతో కరీంనగర్ ప్రజలను మోసం చేయడం సరికాదు



**జనసైన్యం సిటి**
Urban Challenge Fund పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రజలకు పూర్తి నిజాలు చెప్పాలి...కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ "కరీంనగర్‌కు ?840 కోట్లు మంజూరు చేయించాను" అంటూ చేస్తున్న ప్రచారం పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉందని అది సత్య దూరం అని మాజీ కార్పొరేటర్,అడ్వకేట్ ఎ.వి.రమణ విడుదల చేసిన ప్రకటన ద్వార తీవ్రంగా ఖండించాడు .కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన Urban Challenge Fund (UCF) పథకం యొక్క అసలు మార్గదర్శకాలను పరిశీలిస్తే, మొత్తం ప్రాజెక్టు వ్యయంలో కేంద్ర ప్రభుత్వం నేరుగా భరించే మొత్తం కేవలం 25% మాత్రమే. అంటే ?840 కోట్ల ప్రాజెక్టు ఉంటే, కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ రూపంలో వచ్చే మొత్తం సుమారు ?210 కోట్ల వరకు మాత్రమే ఉండే అవకాశం ఉందని మిగతా నిధులు రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ సంస్థలు, బ్యాంకు రుణాలు, మార్కెట్ ఫైనాన్సింగ్ మరియు Public Private Partnership (PPP) ద్వారా సమీకరించాల్సి ఉంటుందని పేర్కొన్నాడు.అలాంటి పరిస్థితుల్లో మొత్తం ?840 కోట్లు కేంద్ర ప్రభుత్వం నేరుగా కరీంనగర్‌కు ఇచ్చినట్లు ప్రచారం చేయడం రాజకీయ ప్రచారం తప్ప మరొకటి కాదని విమర్శించాడు.ప్రజల ముందు వాస్తవాలను దాచిపెట్టి తప్పుడు విజయగాథలు చెప్పడం బాధ్యతాయుత ప్రజాప్రతినిధి లక్షణం కాదని ప్రజలకు స్పష్టంగా చెప్పాల్సిన ముఖ్యమైన అంశాలు.
కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా విడుదల చేసిన మొత్తం ఎంత?కేవలం ప్రతిపాదన దశలో ఉన్న ప్రాజెక్టును "మంజూరు"గా ఎందుకు ప్రచారం చేస్తున్నారు? DPR (Detailed Project Report) ఆమోదం పూర్తయ్యిందా?రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంత?రుణాల ద్వారా తీసుకునే మొత్తం ఎంత? PPP ద్వారా ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోయే ప్రయోజనాలు ఏమిటి?ప్రజలపై భవిష్యత్తులో అదనపు భారం పడే అవకాశం ఉందా? అని ప్రశ్నించాడు.
ఈ ప్రశ్నలకు ముందు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసాడు.ఆలా కాకుండ"?840 కోట్లు తెచ్చాను" అని చెప్పడం ప్రజలను మభ్యపెట్టే రాజకీయ నాటకం మాత్రమే అవుతుందని పేర్కొన్నాడు.కరీంనగర్ నగరానికి నిజంగా అభివృద్ధి కావాలి. కానీ అభివృద్ధి పేరుతో అంకెల గారడీ చేసి ప్రజలను మోసం చేయడం అంగీకారయోగ్యం కాదని.ప్రజల డబ్బుతో, ప్రజల పేరుతో జరిగే ప్రతి ప్రాజెక్టుపై పూర్తి పారదర్శకత ఉండాలని కేంద్ర మంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ప్రజలకు నిజాలు చెప్పాల్సింది పోయి, అర్థసత్యాలతో ప్రచారం చేయడం దురదృష్టకరం అన్నాడు ప్రజలు ఇప్పుడు అవగాహనతో ఉన్నారని కేవలం పెద్ద సంఖ్యలు చెప్పి మోసం చేసే రోజులు పోయాయన్నాడు.కరీంనగర్ ప్రజల తరఫున కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి వివరాలు బహిర్గతం చేయాలని ఎ.వి.రమణ డిమాండ్ చేసాడు.

## ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



**జనసైన్యం సిటి**
జగిత్యాల జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.
రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సుచించారు, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, డి సి యస్ ఓ జితేందర్ రెడ్డి , తహసీల్దార్ వరప్రసాద్ , ఎంపిడివో సి హెచ్ గణేష్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన ఇల్లు నిర్మాణానికి తక్షణ ఆర్థిక సాయం అందిస్తానని కేంద్ర మంత్రి హామీ.



**జనసైన్యం సిటి**
నిన్న రాత్రి గాలి వాన భీభత్సానికి కరీంనగర్ లో పలు చోట్ల కూలిన చెట్లు,.బొమ్మకల్ 5వ వార్డులోని వడ్డెర కాలనీలో గాలివాన భీభత్సానికి కూలిన ఇండ్లు.వడ్డెర కాలనీలో గండికోట రాజేశ్ ఇల్లు పూర్తిగా ధ్వంసం.హుటాహుటిన కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్ లతో కలిసి వడ్డెర కాలనీని సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్.కూలిన ఇల్లు నిర్మాణానికి తక్షణ ఆర్థిక సాయం అందిస్తానని కేంద్ర మంత్రి హామీ.గండికోట రాజేశ్ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ.నగరంలో హోర్డింగ్ ల పటిష్టతపై కమిటీ వేయనున్నట్లు ప్రకటించిన బండి సంజయ్.గాలి వాన భీభత్సానికి వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు అరిగోస పడుతున్నారని ఆవేదన.పరస్పర విమర్శలకే పరిమితమవుతున్నారే తప్ప రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం.ఇకనైనా యుద్ధ ప్రాతిపదికన వడ్లను కొనుగోలు చేయాలని డిమాండ్.కొనుగోలు చేసిన వడ్లకు కేంద్రం పైసలిస్తున్నా ఎందుకింత నిర్లక్ష్యం.కేంద్రం వడ్లకు పైసలివ్వడం లేదని లేఖ రాసే దమ్ముందా?బీజేపీ ఆందోళనలతోనే అంతో ఇంతో వడ్ల కొనుగోలు జరుగుతోంది.

## రాష్ట్ర ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమిది




**జనసైన్యం సిటి**
**నెల రోజులుగా మొత్తుకుంటున్నా వడ్లు కొనకుండా రైతులను అరిగోస పెడుతున్నారు.సీఎం, మంత్రులు, అధికారుల మధ్య సమన్వయమే లేదు.తలో మాట చెబుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారు.తడిసిన ధాన్యం పేరుతో పెద్ద ఎత్తున కోత విధిస్తూ రైతులను దోచుకుంటున్నారు.తెలంగాణ వ్యవసాయం చేయాలంటేనే రైతులు భయపడే దుస్థితి.పంట నష్టపోతే పరిహారమిచ్చే దిక్కు లేదు.పండించిన వడ్లను కొనకపోతే... రైతులకు ఇంకేం మేలు చేస్తారు?నెలాఖరు వరకు వడ్ల కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తే దేనికైనా సిద్ధం.వడ్ల పైసలన్నీ కేంద్రమే ఇస్తుంటే కొనుగోలు చేయడానికి మీకేం ఇబ్బంది?.అసలు వడ్లను కొంటారా? లేదా?.చేతగాకపోతే అదే విషయాన్ని కేంద్రానికి సీఎం లేఖ రాయాలి.బాల్క సుమన్ విధ్వంసకర వ్యాఖ్యలు దుర్మార్గం.విధ్వంసంతో సాధించేదేమీ లేదు.విధ్వంసంతో డబ్బులు వసూలు చేయాలన్నదే బీఆర్ఎస్ ధ్యేయం.బీఆర్ఎస్ ను ప్రజలు పట్టించుకోవడం లేదనడానికి నిదర్శనం బాల్క సుమన్ వ్యాఖ్యలే.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్..కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్ లతో కలిసి బొమ్మకల్ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర మంత్రిరైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న బండి సంజయ్.తడిసిన వడ్లను చూపిస్తే వాపోయిన రైతులు.**

## పాఠశాల గంట మోగేలోపే ప్రతి విద్యార్థి చేతిలో పుస్తకాలు




**జనసైన్యం సిటి**
యూడైస్ం (UDISE+) వివరాల ప్రకారం గంగాధర మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ మరియు ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించారు.
మండలంలోని ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మొత్తం:
25,708 పాఠ్యపుస్తకాలు, 24,092 నోట్‌బుక్స్, 1,845 హైస్కూల్ ప్రోగ్రెస్ కార్డులు, 911 ప్రాథమిక పాఠశాల ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేయబడుతున్నాయి.
ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఏనుగు ప్రభాకర్ రావు మాట్లాడుతూ, పాఠశాలల పునఃప్రారంభానికి ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థికి అవసరమైన విద్యా సామగ్రి ఆలస్యం లేకుండా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.కొత్త విద్యా సంవత్సరానికి సిద్ధంగా ఉండే విధంగా 100% పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ మరియు ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు.విద్యార్థులకు పాఠశాల ప్రారంభమైన మొదటి రోజునుంచే అవసరమైన అన్ని విద్యా సౌకర్యాలు అందించేందుకు విద్యాశాఖ కట్టుబడి పనిచేస్తోందని ఏనుగు ప్రభాకర్ రావు తెలిపారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపుదల మరియు తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో మే 11 నుండి జూన్ 13 వరకు "బడిబాట కార్యక్రమం" మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ శ్రీమతి చిత్ర మిశ్రా గారి దూరదృష్టి మార్గదర్శకత్వంలో, అదనపు కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖాధికారి డా. అశ్విని తనాజీ వాకడే గారి మార్గనిర్దేశక పర్యవేక్షణలో నిర్వహించబడుతోంది. ప్రభుత్వ విద్య బలోపేతం మరియు పాఠశాలల సిద్ధతపై వారి నిరంతర కృషి ప్రశంసనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించారు.

# సమ్మర్ క్యాంప్ అడ్మిషన్లు ప్రారంభం



**కోర్స్ వివరాలు:**
- కాలం : 3 నెలలు (వేసవి ప్రత్యేక శిక్షణ)
- శిక్షణ అనంతరం బ్యాడ్మింటన్ టోర్నమెంట్
- గెలుపొందిన వారికి బహుమతులు & సర్టిఫికెట్లు

**ప్రత్యేకతలు :**
- ఆధునిక వసతులతో విశాలమైన ఇండోర్ స్టేడియం
- అనుభవం గల ప్రొఫెషనల్ కోచ్‌ల ద్వారా శిక్షణ
- బాలురు & బాలికలకు ప్రత్యేక బ్యాడ్మింటన్ శిక్షణ

**టైమింగ్స్:**
ఉదయం 5:00 నుంచి రాత్రి 10:00 వరకు

**కోర్ట్ బుకింగ్:**
ఒక్క గంటకు ₹300/(ఒక కోర్టు)



**ప్రత్యేక రాయితీలు:**
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 50% ఫీజు రాయితీ
- గృహిణులకు 10% రాయితీ
- సీనియర్ సిటిజెన్లకు 10% రాయితీ
- ముందస్తు అడ్మిషన్ తీసుకున్న వారికి ప్రాధాన్యత

92469 66660

మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేస్తున్న కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గారు





MASTERS BADMINTON ACADEMY KARIMNAGAR
Dr.B.R.AMBEDKAR INDOOR STADIUM
Regd.No. (934/2024)

# త్యాగాలు, దానధర్మాలను ప్రతిబింబించే పండుగ బక్రీద్

## (28 మే "ఈద్ అల్ అధా లేదా బక్రీద్" పర్వదిన శుభ సందర్భంగా)

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**


త్యాగాల పండుగగా 'బక్రీద్?' లేదా "బక్రీ ఈద్?"కు పేరుంది. "ఈద్? అల్ అధా" అని కూడా పిలుస్తారు. ఇస్లామిక్ క్యాలెండర్ ఆధారంగా నిర్వహించుకునే బక్రీద్? పండుగకు ఒక ప్రత్యేక తేదీ ఉండదు. మే 27, 2026 రోజు వస్తుందని అంచనా వేసిన బక్రీద్? పండుగ దుల్- హిజ్జా నెలవంక దర్శనం ఆధారం 28 మే 2026 రోజున నిర్వహించుకోవాలని తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాయి. అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్రమైన బక్రీద్? పండుగను ఇస్లామిక్ క్యాలెండర్‌లోని చివరి నెల అయిన దుల్-హిజ్జా 10వ రోజు నెలవంక దర్శనం ఆధారంగా వస్తుంది. భారత దేశంలో చాలా ప్రాంతాల్లో బక్రీద్?ను 28 మే రోజు నిర్వహించుకోగా, జమ్ము కాశ్మీర్‌లో మాత్రం 27 మే 2026 రోజు "ఈద్? అల్ అధా"ను జరుపుకుంటున్నారు.

**బక్రీడ్ పర్వదిన చరిత్ర:**

ప్రవక్త ఇబ్రాహీం కుమారుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వాలని అల్లాహ్ ఆజ్ఞాపించడంతో ఇబ్రహీం ఒప్పుకోవడం జరుగుతుంది. తన కుమారుడిని త్యాగం చేయడానికి ఇస్మాయిల్‌ను అరఫా పర్వత శిఖరానికి చేర్చి బలిపీఠానికి కట్టేస్తాడు ఇబ్రాహీం. ఇబ్రాహీం తన కళ్లను మూసుకొని బలిపీఠంపై ఉన్న తన కుమారుడు ఇస్మాయిల్ దేహంలోకి బాకును దించుతాడు. ఇబ్రాహీం తను కళ్లు తెరిచే సరికి ఇస్మాయిల్ స్థానంలో ఒక పొట్టేలు బలిపీఠంపై చనిపోయి ఉంటుంది. తన ఏకైక దుమారుడైన ఇస్మాయిల్‌ను అల్లాహ్ ఆజ్ఞతో బలి ఇవ్వడానికి కూడా సిద్ధపడిన రోజుగా బక్రీద్? పండుగను త్యాగాల పర్వదినంగా ముస్లిమ్ సమాజం జరుపుకుంటారు. ఇబ్రాహీం భక్తిని మెచ్చిన అల్లాహ్ తన కుమారుడిని తిరిగి తనకు ఇవ్వడం, ఆ తర్వాత ఇబ్రాహీం తన శేష జీవితాన్ని అల్లాహ్ సేవకుఅంకితం చేస్తాడు.

**ఈద్ ముబారక్ శుభాకాంక్షలు :**






త్యాగాలకు గుర్తుగా జరుపుకునే బక్రీద్ పండుగ రోజు పెంపుడు జంతువులైన గొర్రెలు, మేకలు, ఒంటెలను 'ఖుర్బానీ' పేరుతో బలి ఇస్తారు. బలి ఇచ్చిన జంతువులో ఒక భాగాన్ని తమ కోసం ఉంచుకొని, మిగిలిన రెండు భాగాల్లో ఒక భాగాన్ని బంధువులకు, మూడవ భాగాన్ని పేదలు, నిరాశ్రయులకు పంచుతారు. ఈ రోజు మాంసంతో పాటు దానధర్మాలు కూడా చేయడంతో అన్ని వర్గాల ముస్లిమ్ ప్రజలు అందరూ కడుపు నిండా భోజనం చేస్తారు. బక్రీద్? బలి పండుగ రోజు బలికి ముందు ప్రార్థన(దువాలు)లతో తమకు శాంతి, శ్రేయస్సులు కలుగుతాయని నమ్ముతారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లిమ్ సమాజం ఆత్మ పరిశీలన, కరుణ, అభాగ్యులకు మద్దతు, సంఘీభావం, త్యాగం, దానధర్మాల మూల విలువలను ప్రతిబింబించే బక్రీద్? పండుగ రోజు సామూహిక ప్రార్థనలు, సమాజ హిత ప్రసంగాలు ఉంటాయి. కొత్త బట్టలు ధరించి "ఈద్? ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటారు.

బిర్యానీ, కబాబ్, షీర్ ఖుర్మా లాంటి రుచికరమైన వంటలను తయారు చేస్తారు. నిస్వార్థత, దాతృత్వం, త్యాగం, సమానత్వం, కరుణ, ఐక్యత లాంటి సుగుణాలను బలపరిచే బక్రీద్? పండుగ అందరికీ సంతోషాలను అందించాలని కోరుకుందాం. ఈద్? ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుదాం.




# గాల్లో దీపమైన మహిళా, బాలికల ఆరోగ్య హక్కులు

## (28 మే "అంతర్జాతీయ మహిళా ఆరోగ్య చర్యల దినం" సందర్భంగా)

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రకృతి మహిళలపై వివక్ష చూపింది. సృష్టిలోనే ఆమెకు కష్టాలను అంటగట్టింది. పురుషుడితో పోల్చితే మహిళలకు పుట్టుకతోనే కొన్ని శారీరక, జీవ వ్యవస్థలకు సంబంధించిన అసౌకర్యాలను కల్పించడం జరిగింది. మహిళ గర్భం దాల్చడం, నవ మాసాలు మోయడం, ప్రసవ వేదనను అనుభవించడం, రొమ్ముపాలు ఇస్తూ పిల్లల్ని పెంచడం, ఆరోగ్య ప్రతికూలాల నడి అబార్షన్ చేయించుకోవడం, నెలసరి రుతుస్రావం అనుభవించడం, శారీరక అవయాల్లో తేడాలతో వివక్షకు గురి కావడం లాంటివి మహిళలకు మాత్రమే కేటాయించిన సృష్టి కర్త పురుషున్ని రారాజుగా, కుటుంబ పెద్దగా నిలపడం జరిగింది. లౌంగిక, పునరుత్పత్తి ఆరోగ్యం, మహిళా హక్కులను ప్రచారం చేయడానికి, మహిళల్ని చైతన్యవంతులుగా మార్చడానికి 1987 నుంచి ప్రతి ఏట 28 మే రోజున "అంతర్జాతీయ మహిళా ఆరోగ్య చర్యల దినం" లేదా "ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఆక్షన్ ఫర్ వూమెన్స్ హెల్త్"ను పాటించడం ఆనవాయితీగా మారింది. 2026 అంతర్జాతీయ మహిళా ఆరోగ్య చర్యల దినోత్సవం ఇతివృత్తంగా "లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్యం మరియు హక్కులను (ా=ఎ=జీ) రక్షించడం మరియు అందరికీ న్యాయం అందించడం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. మహిళా సాధికారత, మహిళా సమానత్వం, మహిళా ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం, సెక్స్ ఎడ్యుకేషన్ పట్ల కనీస అవగాహన కొరవడడం లాంటి సమస్యలు అనాదిగా మహిళా లోకాన్ని వేదిస్తున్నాయి. కసెక్స్ అండ్ రిప్రొడక్టివ్ హెల్త్ అండ్ రైట్ (ఎస్ఆర్‌హెచ్ఆర్) అంశాన్ని అవగాహన పర్చడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి.




**మహిళల్ని వేధిస్తున్న ప్రధాన అనారోగ్యాలు:**

మహిళలు, బాలికలు ఆజన్మాంతం వివక్ష వలయంలో చిక్కి నరకయాతన అనుభవిస్తున్నారు. మహిళ గోడును వినే నాథుడే కరువైనాడు. ఆమెకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లేదు. పెళ్లి చేసుకోవడానికి ఆమె అంగీకారం అవసరం లేదు. గృహ హింసకు ఆమె వీపు ఓ దెబ్బలకు వేదిక. గర్భం దాల్చడానికి లేదా అబార్షన్ చేసుకోవడానికి ఆమె అనుమతి అవసరం లేదు. చివరకు భర్తతో లౌంగిక సంబంధానికి ఆమె అనుమతి అవసరం లేదు. ఆమెకు ఇష్టం లేకపోయినా, అనారోగ్యంతో ఉన్నా ఆయన చేతిలో నలిగి పోవాల్సిందే. రుతుస్రావ చక్రంలో తగు ఆరోగ్య సురక్షలు అందుబాటులో లేవు. అనారోగ్యానికి ఆమె శరీరమే వేదిక. ప్రసవ సమయంలో మరణించే మహిళల సంఖ్య కూడా ఎక్కువే. గర్భాశయ/రొమ్ము/జననేంద్రియ క్యాన్సర్, స్థూలకాయం, మధుమేహం, జననేంద్రియ అనారోగ్యాలు, తల్లి అనారోగ్యం, రుతువిరతి, నిరాశ/ఆందోళన, ఆస్టియోపోరెసిస్, ఆటోఇమ్యూన్ వ్యాధులు, పోషకాహారలోపం, శారీర వ్యాయాల లోపం, థైరాయిడ్ రుగ్మతలు, గుండె జబ్బులకు ఆమె దేహమే అనుకూలం. రక్తహీనత, లింగ వివక్ష, మూత్రనాళ అనారోగ్యాలు, మూత్రశాలలు తగినన్ని లేకపోవడం, స్థూలకాయం, లౌంగిక సంబంధ వ్యాధులు, రుతుస్రావ అనారోగ్యాలు, గర్భస్థ సమస్యలు, సంతానలేమి, లౌంగిక విజ్ఞానం లోపించడం లాంటి అంశాలతో పాటు పలు రకాల లౌంగిక సంబంధ వ్యాధులకు మహిళ లేదా బాలిక శరీరం ఓ ప్రయోగశాలగా మారింది.

లౌంగిక, పునరుత్పత్తి ఆరోగ్య హక్కులను మహిళలకు విధిగా కల్పిస్తేనే సామాజిక న్యాయం, లింగ సమానత్వం, సుస్థిరాభివృద్ధి సుసాధ్యం అవుతాయి. నా శరీరం, నా హక్కు అనే నినాదం మహిళకు రక్షణ కావాలి. పురుషులు మహిళల అభిప్రాయాలకు గౌకరవం ఇవ్వాలి. మహిళల లౌంగిక, పునరుత్పత్తి ఆరోగ్య హక్కును పురుషాధిక్య సమాజం కాపాడాలి. మహిళలకు తగు స్వేచ్ఛను ఇవ్వడం, వివక్షకు దూరంగా ఉండడం, గృహ హింసకు తావులేకుండా ఉండడం నేటి సమాజ కనీస బాధ్యత.



# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ .
టేబుల్ టెన్నిస్ .చెస్
.క్యారం బోర్డు రంగంలో
ఆసక్తిగలవారికి గంటకు
300 రూపాయల చొప్పున
కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్
టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు
ఇవ్వబడును. ముందస్తు బుకింగ్
చేసుకున్న వారికి ఇవ్వబడును
బుకింగ్ చేసుకోవాల్సిన
ఫోన్ నెంబర్
9246966660

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి
రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

**ఆట వేళలు**

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం



కుమార్ పద్మ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



వైష్ణవి కి జన్మదిన శుభాకాంక్షలు



ఐలేష్ కు జన్మదిన శుభాకాంక్షలు

# నేను సరైన కెరీర్ ఎంచుకున్నానా?



కత్తి జయలక్ష్మి

"నాకు నిజంగా ఏ పని సెట్ అవుతుంది?"
"ఒత్తిడిని ఎలా జయించాలి?"

ఇలాంటి ప్రశ్నలు మిమ్మల్ని ఎప్పుడైనా నిద్రలేకుండా చేశాయా?

మనం జీవితంలో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటాం. కానీ, చాలాసార్లు ఇతరుల ప్రభావం వలనో, లేదా మన గురించి మనకు పూర్తి అవగాహన లేకపోవడం వలనో తప్పటడుగులు వేస్తుంటాం.

కానీ మిమ్మల్ని మీరు సంపూర్ణంగా అర్థం చేసుకోనంత వరకు, మీరు కోరుకున్న విజయం మీకు దక్కదు. దానికి శాస్త్రీయమైన, అత్యంత ప్రభావవంతమైన పరిష్కారమే:

## Psychometric Assessments.

అసలు ఇవి అంటే ఏమిటి? ఇవి మీ జీవితాన్ని ఎలా మలుపు తిప్పుతాయో లోతుగా విశ్లేషిద్దాం.

సైకోమెట్రిక్ అసెస్‌మెంట్స్ అంటే ఏవో సామాన్యమైన క్విజ్‌లు కావు. ఇవి ఎన్నో సంవత్సరాల పరిశోధనల ఆధారంగా రూపొందించబడిన సైకలాజికల్ టూల్స్. ప్రధానంగా ఇవి 4 అంశాలను కొలుస్తాయి.

### 1. IQ (Intelligence Quotient - Cognitive Ability)

ఇది కేవలం మీకు ఎన్ని మార్కులు వస్తాయి అనేది కాదు. ఒక కొత్త విషయాన్ని మీరు ఎంత త్వరగా గ్రహిస్తున్నారు? కష్టమైన సమస్యలను ఎంత లాజికల్‌గా పరిష్కరిస్తున్నారు? లెక్కలు, పదాలను అర్థం చేసుకునే తీరు ఎలా ఉంది? మీ మెదడు యొక్క బేసిక్ ప్రాసెసింగ్ పవర్‌ను ఇది స్పష్టంగా అంచనా వేస్తుంది.

### 2. PERSONALITY

ప్రపంచంలో ఏ ఇద్దరు వ్యక్తులూ ఒకేలా ఉండరు. మీరెలాంటి వారు? అందరితో ఇట్టే కలిసిపోతారా లేక ఒంటరిగా పని చేయడానికి ఇష్టపడతారా? M T Work Stylవ ఎలా ఉంటుంది? మీ బలాలు, బలహీనతలు ఏమిటి? ఈ పరీక్ష మీ వ్యక్తిత్వాన్ని అద్దంలో చూపించి, మీకు ఎలాంటి వాతావరణం సెట్ అవుతుందో చెబుతుంది.

### 3. CAREER APTI-TUDE

లక్షల రూపాయలు ఖర్చు పెట్టి చదివిన చదువు ఒకటైతే, చేసే ఉద్యోగం మరొకటి. ఈ పరిస్థితి రాకూడదంటే ఈ అసెస్‌మెంట్ తప్పనిసరి. మీ xత్వతీవర్ం, మీకున్న ూాఎఅశ్రీశ్రీం కు ఏ వృత్తి పర్ఫెక్ట్‌గా సూట్ అవుతుంది? మీరు ఏ రంగంలో అత్యున్నత శిఖరాలకు చేరుకోగలరో ఇది పక్కాగా బ్లూ-ప్రింట్ ఇస్తుంది.

### * EMOTIONAL INTELLIGENCE

నేటి కార్పొరేట్ ప్రపంచంలో "Xు మీకు ఉద్యోగాన్ని ఇస్తే, జూు మీకు ప్రమోషన్ ఇస్తుంది". Stressను మీరు ఎలా ఎదుర్కొంటున్నారు? మీ కోపాన్ని, ఆందోళనను ఎంతవరకు అదుపులో (Self-Regulation) ఉంచుకోగలరు? ఇతరుల భావాలను (Empathy) అర్థం చేసుకుని వారితో ఎలా కలిసిపోగలరు? మీ మానసిక పరిణితిని కొలిచే అద్భుతమైన కొలబద్ద ఇది.

### Why They Matter

**Self-Awareness:** మీలోని దాగివున్న శక్తులు, లక్షణాలు, మరియు అసలైన సామర్థ్యాన్ని గుర్తిస్తారు.



**Better Decisions:** చదువు, కెరీర్, లేదా relation-shipం విషయంలో ఎలాంటి గందరగోళం లేకుండా పక్కా నిర్ణయాలు తీసుకుంటారు.

**Personal Growth:** మీ ఎమోషన్స్ బ్యాలెన్స్ చేసుకుంటూ, మానసికంగా దృఢంగా మారి అత్యుత్తమ పనితీరు కనబరుస్తారు.

***Career Success:** మీ విలువలు, ఆసక్తులకు సరిపోయే వృత్తిని ఎంచుకుని ఉద్యోగ జీవితంలో సంతృప్తిని, విజయాన్ని సాధిస్తారు.

చీకట్లో బాణాలు వేయడం ఆపండి.

**Scientific & Reliable, Confidential & Safe.** ఖచ్చితమైన రిపోర్ట్స్ ద్వారా మీకు స్పష్టమైన మార్గనిర్దేశం (Actionable Insights) చేసే నిపుణుల సహాయం తీసుకోండి.

# కరీంనగర్లో ఫ్లెక్సీ బ్యానర్ల బీభత్సం



















జనసైన్యం సిటి

కరీంనగర్లో ఎక్కడపడితే అక్కడ అనుమతి లేకుండా ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు కట్టడంతో రాత్రి గాలివాన రాకతో ఫ్లెక్సీలు తెగి కరెంటు వైర్లపై పడటంతో నగరంలో కరెంటు తీగలకు అంతరయం జరిగింది .కరెంటు లేక నగరంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఎక్కడపడితే అక్కడ అనుమతి లేకుండా ఫ్లెక్సీ ఓటింగ్ లు పెట్టడంతో గాలివాన వచ్చినప్పుడు ప్రతిసారి కరెంటు తీగలపై పడి కరెంటు నిలిచిపోయి నగరంలో ప్రజలకు కరెంటు తిప్పల ఎదురవుతుంది అయితే నగరంలో కరెంటు తీగలకు అడ్డు వస్తున్న  చెట్టు కొమ్మలను కొట్టివేస్తారే తప్ప కరెంటు తీగలకు  అడ్డుగా ఉన్న పైన ఉన్న ఫ్లెక్సీలను మాత్రం ఎందుకు తీయాలని మేధావులు ప్రశ్నిస్తున్నారు.

జనసైన్యం



# సంతోషాల గొడుగు

పది మందిలో నవ్వుల..
నటనలు చేసే మగాడి వెనుక..
ఆవేదనల అగాధాలుంటాయి
సమస్యల సంక్షోభాలుంటాయి
కష్టాల బస్తాల సందుల్లో..
ఎంత వెతికినా పిరికెడు..
సంతోష గింజలైనా దొరకవు
మనం చేస్తున్న సంసారం..
సదా కష్టనష్టాలతోనే..
సుఖసంతోషాల కరువే మరి !
నాలుగేళ్లు పైబడిన చెట్టును తీసి..
మరో చోట నాటడం వీలుకాదు
కాని ఇదేం చోద్యమోగాని..
ఇరవై ఏళ్ల పుట్టింటి కూతురును..
అత్తారింట్లో నాటడం విచిత్రమే
ఇది స్త్రీశక్తికి మాత్రమే సాధ్యం
ఆమె మొక్కలా ఎక్కడ నాటినా..
అక్కడ తన ఉనికిని చాటుకుంటూ..
రెండు గృహాల్లో వెలుగు నీడల్ని..
నింపగల మహాశక్తి స్వరూపిణి !
ఆమె ఓ బహుముఖ ప్రజ్ఞాశాలి
ఆమె చేతులు డిష్ వాషర్..
చేతల్లో మహిళ వాషింగ్ మెషిన్..
ఆమె అవిశ్రాంత ఫ్లోర్ క్లీనర్..
ఆమె ఏ డిగ్రీలు లేని అద్భుత చెఫ్..
ప్రేమలు పంచే ఏసీ కూలర్ పవనం..
అన్నామృతం వడ్డించే ఆపన్నహస్తం
బిడ్డల సుఖ సంతోషాల గొడుగు




భర్త మౌన భాష తెలిసిన మేధావి
ఇవ్వడమే తెలిసిన మహా వృక్షం స్త్రీ !

మధుపాళీ

## ప్రమాదంలో గాయపడిన సర్పంచ్ భర్త వరప్రసాద్‌కు పరామర్శ



**జనసైన్యం సిటి**

రామన్నపాలెం గ్రామ సర్పంచ్ కృష్ణకుమారి భర్త వరప్రసాద్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో, మంగళవారం ఆయన స్వగృహంలో ఎంఆర్పీఎస్ మండల కమిటీ నాయకులు వరప్రసాద్‌ను పరామర్శించారు.ఎంఆర్పీఎస్ మండల ఇంచార్జ్ కోటమర్తి బాలస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ పరామర్శ కార్యక్రమంలో, నాయకులు వరప్రసాద్‌ను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం నుంచి కోలుకుంటున్న ఆయనకు మనోధైర్యాన్ని నింపుతూ, త్వరగా సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ క్లిష్ట సమయంలో సర్పంచ్ కుటుంబానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కిన్నెర రత్నకుమార్, జిల్లా సభ్యులు కనకపూడి రవి, విహెచ్‌పీఎస్ అధ్యక్షురాలు పర్స మనుష, సాధు రామకృష్ణ, మల్లేశ్వరావు గ్రామస్థులు పరిమి గోపి, కావూరి సతీష్, కంచర్ల బాలరాజు, కొప్పుల దేవయ్య, పరిమి శివ, జొన్నలగడ్డ రామకృష్ణ, పరిమి వీరస్వామి, పరిమి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం బాధితులకు అండగా సర్పంచ్ శేఖర్.




**జనసైన్యం సిటి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పత్తికుంటపల్లి గ్రామంలో మంగళవారం కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా పలువురు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. భారీ గాలులకు కొన్ని ఇళ్ల పైకప్పులు కొట్టుకుపోవడంతో బాధిత కుటుంబాలు నిరాశ్రయులుగా మారాయి.ఈ విషయం తెలుసుకున్న పత్తికుంటపల్లి సర్పంచ్ జుట్టు శేఖర్ మానవత్వం చాటుతూ తన స్వంత ఖర్చులతో బాధిత కుటుంబాలకు సహాయం అందించారు. బుధవారం గ్రామంలోని 5 నిరాశ్రయ కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం బ్యాగ్‌తో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జుట్టు శేఖర్ మాట్లాడుతూ, అకాల వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బాధితులు ధైర్యంగా ఉండాలని సూచించారు, గ్రామం లో లోని పేదవారికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.సర్పంచ్ చేసిన సహాయానికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మనోహర్ రెడ్డి,వార్డు సభ్యులు రాజమణి ,అభిలాష్,రవి,పూజనరేష్,పావని,భారతి, గ్రామ సెక్రటరీ సాయి సుధ,పాల్గొన్నారు.

# యువత ఆక్రందన 'బొద్దింకల పార్టీ'



పోరెడ్డి దామోదర్ రెడ్డి

తత్వవేత్తలు ప్రజాస్వామ్యంలో యువతను దేశ భవిష్యత్తు అని అభివర్ణిస్తుంటారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు యువతే సమాజంలో మార్పునకు చిహ్నమంటూ పేర్కొంటాయి.

ఏది ఏమైనా, యువతలో మాత్రం నిత్య చేతనమై ఉంటుందని, సమాజంపై వారికి అవగాహన ఉంటుందనేది వాస్తవం. సరైన అవకాశాలు లేక దేశవ్యాప్తంగా నిరుద్యోగు లు ఇబ్బందిపడుతున్నారనేది నిజం.

అలా చూస్తే.. చిన్నా చితకా ఉద్యోగాలు చేసుకుం టూ తల్లిదండ్రులను చూసుకుంటున్న వారు, కుటుంబాలను పోషించుకుంటున్న వారే ఎక్కువ.

ఇలాంటి సందర్భంలో వారిని టార్గెట్ చేస్తూ బ్యూరోక్రసీ లేదా జ్యుడిషియరీలో భాగమైన వ్యక్తులు వ్యాఖ్యలు చేస్తే, సహజంగానే వారు స్పందిస్తారు. తాజాగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ 'నిరుద్యోగులు బొద్దింకలు' అనే వ్యాఖ్యలపైనా యువత అలాగే స్పందించింది. ఆ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో దుమారం రేపాయి. సీజేఐ ఆ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చినప్పటికీ, యువత మాత్రం తమ ఆత్మగౌరవంపై దాడిగా భావించింది. అందుకే..

సోషల్‌మీడియాలో ఉన్నట్టుండి ఒక వ్యంగ్యపార్టీ పుట్టుకొచ్చింది

దాని పేరే కాక్రోచ్ జనతా పార్టీ. పార్టీపై కొద్దిరోజుల పాటు లక్షల సంఖ్యలో మీమ్స్, పోస్టులు, వ్యంగ్య వీడియోలు, రాజకీయ సెటైర్లు వరదలా వచ్చాయి. ఇది కేవలం సర దా ట్రెండ్ కాదు..

యువతలో పేరుకుపోయి న అసంతృప్తి, నిరుద్యోగ బాధ. రాజకీయ వ్యవస్థపై విసుగుచెంది బయటపడిన రూపమని విశ్లేషకులు భావిస్తున్నారు. నేటి యువ త పరిస్థితి ఎంతో సంక్లిష్టంగా మారింది. ఉన్నత చదువులు పూర్తిచేసినా ఉద్యోగాలు రావడం లేదు.

ప్రభుత్వ నియామకాలు ఆల స్యం, పరీక్షల పేపర్ లీకేజీలు, ప్రైవేట్ రంగం లో అస్థిర ఉద్యోగాలు. పెరుగుతున్న జీవన వ్యయం యువతను తీవ్ర నిరాశలోకి నెడుతున్నాయి. ఒకవైపు స్కిల్ ఇండియా, డిజిట ల్ ఇండియా, స్టార్టప్ ఇండియా అంటూ కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలు గొప్పలు చెబుతుంటే, మరోవైపు లక్షలాది మంది యువకు లు ఉద్యోగ నోటిఫికేషన్ కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. చదువుకున్న యువతలో భవిష్యత్తుపై భయం పెరుగుతున్నది.

ఇలాంటి పరిస్థితుల్లో బాధ్యతాయుత స్థానాల్లో ఉన్నవారు యువతను చిన్నచూపు చూస్తూ మాట్లాడితే అది కేవలం ఒక వ్యాఖ్యగా మిగలదు. అది యువత ఆత్మగౌరవాన్ని గాయప రుస్తుంది. 'మమ్మల్ని సమస్యగా చూస్తున్నారా? లేక దేశ శక్తిగా గుర్తిస్తున్నారా?' అన్న ప్రశ్న ఇప్పుడు యువతలో బలంగా వినిపిస్తోంది. యువశక్తి సంఘటితమై సమా జంలోని కుళ్లును కడిగిపారేయాల్సిన సమయం ఆసన్నమైంది.

సోషల్ మీడియా వేదికగా నిరసన..

ఒకప్పుడు ప్రజా వ్యతిరేకత రోడ్లపై కనిపించేది. ఇప్పుడు అదే నిరసన డిజిటల్ ప్రపంచంలో ట్రెండ్ రూపంలో బయటపడుతున్నది. కాక్రోచ్ జనతా




పార్టీ కూడా అలాంటి డిజిటల్ నిరసనలలో ఒకటి. దీన్ని అభిజిత్ దీప్కే పార్టీ వ్యవస్థాపకుడు. గతం లో ఈయన ఆప్ రాజకీయ వ్యూహకర్త పనిచేసి, ఆ తర్వాత తప్పుకొన్నారు. మొత్తంగా ఆ పార్టీ విషయం మాత్రం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పార్టీ ఎన్నికల సం ఘంలో రాజకీయ పార్టీగా నమోదు కాలేదు. కానీ, సోషల్ మీడియా ద్వారా యువత చేతిలో ఇప్పుడు సామాజిక వేదిక ఆయుధమవుతున్నది. ఒక రాజకీయ వ్యాఖ్యను గంటల్లో దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మార్చగల సామర్థ్యం ఇప్పటి యువతకు వచ్చింది.

వ్యంగ్యంగా మీమ్స్, సెటైరికల్ పోస్టులు, షార్ట్ వీడియోల ద్వారా యువత తమ కోపాన్ని, అసంతృప్తిని వ్యక్తపరుస్తోం ది. ఈ పరిణామం రాజకీయ పార్టీలకు కూడా ఒక గట్టి హెచ్చరిక. ప్రజల భావోద్వేగాలను, ముఖ్యంగా యువత మనోభావా లను తక్కువ అంచనా వేయడం ఇక ప్రమాదకరం. సోషల్ మీడియా కాలంలో ప్రతి మాటకు వెంటనే ప్రజా తీర్పు వస్తోంది. అయితే, మరోవైపు సోషల్ మీడియా వేదిక బాధ్యతా యుతంగా ఉపయోగపడాలి.

వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం, ద్వేష ప్రచారం పెరగడం కూడా సమాజానికి మం చిది కాదు. విమర్శలు ఉండాలి.. కానీ, అవి విధాన పరమైనవిగా, విలువలతో కూడినవిగా ఉండాలి. ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు మారాల్సిన సమయం..

యువతను ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూసే రాజకీయ సంస్కృతి మారాలి. ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం కాకుం డా.. ఆ హామీలను అమలు చేసే బాధ్యత పాలకులపై ఉంది.

ఉద్యోగాలు, పారదర్శక నియామకాలు, పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి, యువ పారిశ్రామిక వేత్తలకు మద్దతు వంటి అంశాలపై ప్రభుత్వాలు నిజాయితీగా పనిచేయాలి. రాజకీయ నాయకులు కూడా మాటల్లో సంయమనం పాటించాలి. ప్రజాజీవితంలో ఉన్నవారి ప్రతి వ్యాఖ్య సమా జంపై ప్రభావం చూపుతుంది.

ముఖ్యంగా యువతపై వ్యాఖ్యానించే సమయంలో బాధ్యత మరింత అవసరం.యువతను అవమానించడం ద్వారా తాత్కాలిక రాజకీయ ప్రయోజనం ఉండొచ్చు. కానీ, దీర్ఘకాలంలో అది ప్రజలలో వ్యతిరేకతను పెంచుతుంది. యువత కూడా ఆవేశం కంటే అవగాహనతో ముందుకు రావాలి. సోషల్ మీడియా ట్రెండ్లు మాత్రమే కాదు.. ఓటు హక్కు, ప్రజా చర్చలు, సామాజిక చైతన్యం, ప్రజాస్వామ్య పోరాటాల ద్వారా మార్పు తీసుకు రావాలి. విమర్శించడమే మాత్రమే కాదు, మన దేశ రాజకీయాల్లో శూన్యత ఏర్పడిన వేళ ప్రజాస్వామ్య మార్గంలో, రాజ్యాంగబద్ధంగా ఈ సామాజిక కుళ్లును కడిగేయడానికి ప్రత్యామ్నాయ వేదిక (ఆలోచనలు) కూడా సమా జానికి అందించాలి.

యువత చేతిలోనే సమాజ భవిష్యత్తు..

కాక్రోచ్ జనతా పార్టీ అనే వ్యంగ్య పార్టీ ఒక పెద్ద సామాజిక హెచ్చరికగా మారింది. ఎవరైనా యువతను చిన్నచూపు చూడొచ్చు- కానీ, వారి అణచివేయలేరనడానికి కొత్త వ్యంగ్య పార్టీనే నిదర్శనం. యువత ఆవేదనను అర్థం చేసుకునే దేశమే ముందుకు సాగుతుంది.

నేటి యువత కేవలం సోషల్ మీడియా ట్రెండ్ల సృష్టికర్తలు మాత్రమే కాదు..- రేపటి సమాజ నిర్మాతలు. అందుకే అత్యున్నత స్థాయి పదవుల్లో ఉన్నవారు, పాలకులు యువతను విమర్శించే ముందు వారి ఆవేదనను వినాలి.

వారి గురించి మాట్లాడే ముందు సంయమనం పాటించాలి. యువత కూడా ఆవేశం కంటే వివేకంతో, ఆలోచనతో స్పందించాలి. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో యువత గళం బలహీన స్వరం కాకూడదు.

చిత్తశుద్ధితో ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు ఫలితమేదైనా, దిశ మార్చుకుంటూ ముందుకెళ్లాలి. యువత ఆగ్రహానికి పెద్ద పెద్ద నియంతలే నేలకూలిన గత కాల చరిత్రను గుర్తెరిగి ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు వ్యాఖ్యలు చేస్తే సమాజానికి మంచిది.

# ‘ఏఐ’ తో మోసం - “కృత్రిమ భ్రాంతులు” ప్రపంచంలో తప్పుడు సమాచారంపై ఆందోళనలు



డాక్టర్. రాధికారాణి

చాట్‌జీపీటీ వంటి కృత్రిమ మేధస్సు (ఏఐ) సాధనాలు ప్రజలు నేర్చుకునే విధానం, పనిచేసే తీరు, సంభాషణలు జరిపే విధానం, సమాచారాన్ని పొందే విధానాన్ని వేగంగా మార్చుతున్నాయి. వ్యాసాలు రాయడం నుంచి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం వరకు, చిత్రాలు, వీడియోలు, వాయిస్‌లు సృష్టించడం వరకు ఏఐ వ్యవస్థలు ఇప్పుడు దైనందిన జీవితంలో లోతుగా కలిసిపోతున్నాయి. అయితే, ఈ శక్తివంతమైన సాంకేతికతలకు ఒక ప్రమాదకరమైన వైపు కూడా ఉందని నిపుణులు పెరుగుతున్న స్థాయిలో హెచ్చరిస్తున్నారు --- అదే పూర్తిగా తప్పుడు సమాచారాన్ని కూడా ఎంతో నమ్మదగినట్లు సృష్టించే సామర్థ్యం.

ఏఐపై పెరుగుతున్న ప్రధాన ఆందోళనల్లో ఒకటి “కృత్రిమ భ్రాంతి” (ూతీఅటఅఎఝశ్రీ ఝశ్రీశ్రీబఎఅఙ్‌అశీఅ) అనే పరిణామం. ఇందులో ఏఐ వ్యవస్థలు నిజమైనట్లు, ఖచ్చితమైనట్లు కనిపించే కానీ వాస్తవానికి పూర్తిగా కల్పితమైన సమాచారాన్ని తయారు చేస్తాయి. మనుషుల మాదిరిగా ఏఐకి నిజాలు లేదా వాస్తవ ప్రపంచంపై అవగాహన ఉండదు. ఇది ఇంటర్నెట్‌లోని విపరీతమైన డేటాలో కనిపించే నమూనాల ఆధారంగా మాత్రమే సమాధానాలను అంచనా వేస్తుంది. ఫలితంగా, ఇది ధైర్యంగా తప్పు సమాధానాలు, నకిలీ సూచనలు, ఊహాజనిత సంఘటనలు లేదా దారితప్పించే వివరణలను కూడా ఇవ్వగలదు.

నిపుణుల హెచ్చరిక ఏమిటంటే, ఏఐ సృష్టించిన తప్పుడు సమాచారం ఎంతో ప్రొఫెషనల్‌గా, నమ్మదగినట్లుగా కనిపించడం వల్ల ప్రజలను సులభంగా గందరగోళానికి గురిచేసి, అబద్ధపు కథనాలను అపూర్వ వేగంతో వ్యాప్తి చేయగలదు.

### కృత్రిమ భ్రాంతి అంటే ఏమిటి?

చాట్‌బాట్ లేదా ఏఐ వ్యవస్థ వాస్తవానికి ఎలాంటి ఆధారం లేని సమాచారాన్ని సృష్టించినప్పుడు దాన్ని కృత్రిమ భ్రాంతి అంటారు. ఈ భ్రాంతులు వచనం, చిత్రాలు, ఆడియోలు లేదా వీడియోల రూపంలో కనిపించవచ్చు.

ఏఐ వ్యవస్థలు నేర్చుకున్న డేటా నమూనాల ఆధారంగా స్పందించేందుకు రూపొందించబడినా, అధునాతన జనరేటివ్ ఏఐ నమూనాలు కొన్నిసార్లు సరైన సమాచారం లేనప్పుడు కొత్త వివరాలను “కల్పిస్తాయి”. ఈ తప్పులు ఎంతో నమ్మదగినట్లు వినిపించడం వల్ల, స్వతంత్రంగా సమాచారాన్ని ధృవీకరించని వినియోగదారులను తప్పుదారి పట్టించవచ్చు.

### ఇలాంటి భ్రాంతులను తగ్గించేందుకు పరిశోధకులు సూచిస్తున్న అంశాలు ఇవి:

విభిన్నమైన, నమ్మదగిన డేటాతో ఏఐ వ్యవస్థలకు శిక్షణ ఇవ్వడం

క్రమం తప్పకుండా పరీక్షలు, మానవ మూల్యాంకనాలు నిర్వహించడం

అసాధారణ లేదా కల్పిత సమాచారాన్ని గుర్తించే పద్ధతులను అభివృద్ధి చేయడం

ఏఐ వ్యవస్థల్లో పారదర్శకత, బాధ్యతను పెంచడం

### ఏఐ కల్పితాల నిజజీవిత ఉదాహరణలు

ఏఐ భ్రాంతులు కేవలం సిద్ధాంత పరమైన సమస్యలు కాదని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే అనేక నిజజీవిత ఘటనలు ఇలాంటి తప్పుడు సమాచార ప్రభావం ఎంత ప్రమాదకరమో చూపించాయి.

### నకిలీ న్యాయ కేసులు

అమెరికాలో ఒక న్యాయవాది కోర్టు పత్రాలు సిద్ధం చేయడానికి చాట్‌జీపీటీ సహాయం తీసుకున్నాడు. ఆ ఏఐ అసలు లేని న్యాయ కేసులు, సూచనలను నిజమైనట్లుగా సృష్టించింది. ఆ నకిలీ కేసులు పొరపాటున కోర్టులో సమర్పించబడటంతో అవమానం, న్యాయపరమైన పరిణామాలు ఎదురయ్యాయి.

### కల్పిత అకాడెమిక్ పరిశోధనలు

ఏఐ సాధనాలను పరిశీలించిన పరిశోధకులు, చాట్‌జీపీటీ కొన్నిసార్లు అసలు లేని శాస్త్రీయ పరిశోధన పత్రాల సారాంశాలను సృష్టించిందని గుర్తించారు. కొన్ని సందర్భాల్లో నకిలీ డిజిటల్ ఆబ్జెక్ట్ ఐడెంటిఫయర్లు (డీఓఐలు) కూడా రూపొందించి, ఆ కల్పిత పరిశోధనలు నిజమైనట్లుగా చూపించింది.

### నకిలీ జీవిత చరిత్రలు

మోసగాళ్లు, ఆటోమేటెడ్ బాట్లు నిజమైన వ్యక్తుల పేర్లతో నకిలీ జీవిత చరిత్రలను తయారు చేసి వాటిని ఆన్‌లైన్‌లో అమ్మేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. ఆ జీవిత చరిత్రల్లో కల్పిత విజయాలు, మత విశ్వాసాలు, వ్యక్తిగత చరిత్రలు చేర్చబడ్డాయి.

### తప్పుడు వార్త కథనాలు

కొన్ని వార్తా సంస్థలు తెలియకుండానే ఏఐ సృష్టించిన పుస్తకాల జాబితాలు, వ్యాసాలను ప్రచురించాయి. అందులో నిజమైన రచయితల పేర్లతో కల్పిత పుస్తకాలను చేర్చారు. ఆ వివరణలు ఎంతో నమ్మదగినట్లుగా ఉండటంతో మొదట్లో ఎవరూ గుర్తించలేకపోయారు.

### దారితప్పించే కార్పొరేట్ సమాచారం

విస్తృత చర్చకు దారితీసిన ఒక ఘటనలో, ఒక ఎయిర్‌లైన్ చాట్‌బాట్ వినియోగదారుడికి కంపెనీ విధానాల్లో అసలు లేని రీఫండ్ సమాచారాన్ని ఇచ్చింది. అనంతరం ఒక సివిల్ ట్రిబ్యునల్, ఆ దారితప్పించే ఏఐ సమాధానానికి సంస్థనే బాధ్యురాలిగా పేర్కొంటూ పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

### నిపుణులు ఎందుకు ఆందోళన చెందుతున్నారు?

విద్య, మీడియా, సాంకేతిక రంగాల నిపుణులు, ఏఐ సృష్టించే తప్పుడు సమాచారం సమాజం ఇప్పటికే ఎదుర్కొంటున్న ఫేక్ న్యూస్, ఆన్‌లైన్ మోసాలను మరింత తీవ్రతరం చేయవచ్చని భావిస్తున్నారు.

### ఇప్పటికే ఏఐ చేయగలిగేవి:

నిజమైనట్లుగా కనిపించే నకిలీ వార్తలు రాయడం

తప్పుడు సూచనలతో కల్పిత అకాడెమిక్ వ్యాసాలు తయారు చేయడం

వాస్తవిక చిత్రాలు, వీడియోలు సృష్టించడం

మనుషుల గొంతులు, ముఖ కవళికలను కాపీ చేయడం

నకిలీ సంభాషణలు లేదా ప్రసంగాలు రూపొందించడం

ఇంతకుముందు ఇలాంటి నమ్మదగిన తప్పుడు సమాచారాన్ని తయారు చేయాలంటే అధునాతన సాంకేతిక నైపుణ్యం, ఎక్కువ వనరులు, సమయం అవసరమయ్యేది. ఇప్పుడు జనరేటివ్ ఏఐ సాధనాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండటంతో, ఎవరికైనా కొన్ని నిమిషాల్లోనే దారితప్పించే కంటెంట్ తయారు చేసే అవకాశం వచ్చింది.

### దీంతో నిపుణులు భయపడుతున్న అంశాలు:

కుట్ర సిద్ధాంతాల పెరుగుదల

ప్రజాభిప్రాయాల మాయచేయడం

సంస్థలపై విశ్వాసం దెబ్బతినడం

ఎన్నికలు, ప్రజాస్వామ్య ప్రక్రియలపై ప్రభావం

అత్యవసర పరిస్థితులు లేదా ఘర్షణల సమయంలో గందరగోళం పెరగడం

### విద్యార్థులు ఏమి నేర్చుకోవాలి?

ఈ కొత్త డిజిటల్ వాస్తవానికి పాఠశాలలు, కళాశాలలు అత్యవసరంగా విద్యార్థులను సిద్ధం చేయాలని విద్యావేత్తలు, పరిశోధకులు భావిస్తున్నారు. ఏఐ సృష్టించిన సమాచారం ఎంతో నమ్మదగినట్లు కనిపించే ఈ యుగంలో సంప్రదాయ విమర్శనాత్మక ఆలోచనా పద్ధతులు మాత్రమే సరిపోవని వారు చెబుతున్నారు.

తప్పుడు సమాచారానికి వ్యతిరేకంగా విద్యార్థులు, పౌరులు మరింత ప్రతిఘటన కలిగి ఉండేందుకు మూడు ముఖ్య నైపుణ్యాలను బోధించాలని నిపుణులు సూచిస్తున్నారు.

1. నమ్మే ముందు పరిశీలించండి -లాటరల్ రీడింగ్

ఏదైనా వెబ్‌సైట్, వ్యాసం లేదా సోషల్ మీడియా పోస్టును వెంటనే నమ్మకుండా, అనేక విశ్వసనీయ వనరులతో సరిపోల్చి ధృవీకరించడం విద్యార్థులు నేర్చుకోవాలి.

### ముఖ్యమైన ప్రశ్నలు:

ఈ సమాచారాన్ని ఎవరు రూపొందించారు?

ఈ అంశంపై మాట్లాడేందుకు వారికి అర్హత ఉందా?

ఈ వాదనలకు ఆధారాలు ఉన్నాయా?

విశ్వసనీయ నిపుణులు కూడా అంగీకరిస్తున్నారా?

ఈ పద్ధతిని “లాటరల్ రీడింగ్” అంటారు. ఇది సమాచారాన్ని నిజమని అంగీకరించే ముందు దానిపై పరిశీలన చేయాలని ప్రోత్సహిస్తుంది.

2. నిజమైన పరిశోధనను అర్థం చేసుకోవడం - పరిశోధన అవగాహన

చాలామంది పరిశోధన అంటే ఆన్‌లైన్‌లో వెతకడమే అనుకుంటారు. కానీ నిజమైన పరిశోధన అంటే ఆధారాల నాణ్యత, విశ్వసనీయతను అంచనా వేయడమని నిపుణులు చెబుతున్నారు.

### విద్యార్థులు తెలుసుకోవాల్సిన అంశాలు:

జర్నల్స్, ప్రచురణల విశ్వసనీయత

పరిశోధన పద్ధతులు, నమూనా పరిమాణాలు

పీర్ రివ్యూ వ్యవస్థలు

శాస్త్రీయ పరీక్షలు, ధృవీకరణ

నైపుణ్యం మరియు అభిప్రాయం మధ్య తేడా

ఉదాహరణకు, సోషల్ మీడియాలో ఒక వైద్యుడు ధైర్యంగా మాట్లాడుతున్నాడని మాత్రమే అతను వ్యాక్సిన్లు లేదా అంటువ్యాధుల నిపుణుడని చెప్పలేము. నిజమైన నైపుణ్యం ప్రత్యేకత, ఆధారాలపై ఆధారపడి ఉంటుంది.

3. సాంకేతికత ఎలా పనిచేస్తుందో తెలుసుకోవడం - సాంకేతిక అవగాహన

ఏఐ వ్యవస్థలు, సోషల్ మీడియా అల్గోరిథమ్‌లు ఎలా పనిచేస్తాయో అర్థం చేసుకోవడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు.

ఏఐ మనుషుల మాదిరిగా “ఆలోచించదు”. ఇది భారీ డేటాలో కనిపించే గణాంక నమూనాల ఆధారంగా మాత్రమే స్పందనలను అంచనా వేస్తుంది. అలాగే సోషల్ మీడియా వేదికలు వినియోగదారుల దృష్టిని ఎక్కువగా ఆకర్షించే కంటెంట్‌ను ముందుకు తీసుకువస్తాయి, ఎందుకంటే ఆ దృష్టి ప్రకటనల ఆదాయాన్ని పెంచుతుంది.



### ప్రజలు తెలుసుకోవాల్సిన విషయాలు:

అల్గోరిథమ్‌లు మనకు కనిపించే సమాచారాన్ని ఎలా ప్రభావితం చేస్తాయి

కొన్ని విషయాలు ఎందుకు వైరల్ అవుతాయి

డిజిటల్ వేదికల వెనుక ఉన్న వ్యాపార ప్రయోజనాలు

ప్రోగ్రామర్ల పక్షపాత ధోరణుల ప్రభావం

ఈ వ్యవస్థలను అర్థం చేసుకోవడం ద్వారా వినియోగదారులు ఆన్‌లైన్ సమాచారాన్ని మరింత జాగ్రత్తగా, ఆలోచనాత్మకంగా స్వీకరించగలరు.

### తప్పుడు సమాచారానికి వ్యతిరేకంగా రక్షణ నిర్మాణం

ఏఐ సాంకేతికత మరింత అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, సమాజం కూడా వేగంగా మార్పులకు అనుగుణంగా మారాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. విమర్శనాత్మక ఆలోచన, పరిశోధన అవగాహన, సాంకేతిక పరిజ్ఞానం --- ఇవన్నీ వ్యక్తులను, సమాజాలను మోసాల నుంచి రక్షించేందుకు అత్యంత అవసరమవుతాయి.

సమాచారాన్ని ప్రశ్నించడం, నిజాలను ధృవీకరించడం, ఒక సమాచారాన్ని వ్యాప్తి చేయడం ద్వారా ఎవరికి లాభం కలుగుతుందో అర్థం చేసుకోవడం వంటి అలవాట్లు ప్రజల్లో పెంపొందితే తప్పుడు సమాచారానికి వ్యతిరేకంగా బలమైన రక్షణ ఏర్పడుతుందని విద్యావేత్తలు విశ్వసిస్తున్నారు.

ఏఐ అపారమైన అవకాశాలను అందిస్తున్నప్పటికీ, దాన్ని బాధ్యతాయుతంగా, విమర్శనాత్మక దృష్టితో ఉపయోగించాల్సిన అవసరం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. డిజిటల్ యుగంలో జాగ్రత్తగా ఆలోచించడం, ఆధారాలను పరిశీలించడం, తప్పుడు సమాచారాన్ని గుర్తించడం - ఇవే భవిష్యత్తులో అత్యంత ముఖ్యమైన జీవన నైపుణ్యాలుగా మారవచ్చు.

# పొగ వద్దు ఆరోగ్యం ముద్దు



పొగ
ఆరోగ్యానికి సెగ
ప్రాణం తీసే పొగకు వద్దు
ఆరోగ్యమే ముద్దు
క్షణిక కాలం సంతృప్తి వద్దు
క్షేమంగా ఉండే జీవితమే ముద్దు
స్టైల్ కోసం నీవు వెలిగించే
సిగరెట్టు నీ ఆయుషును
తగ్గిస్తుంది
నీవు వదిలే పొగ ఇతరుల
ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది
నీ కుటుంబం పసిపిల్లల
గుండెలను పిండేస్తుంది
టైం పాస్కుఆరంభమై పొగ
తాగడం ప్రాణాంతకమైంది
కాసులు పెట్టీ రోగాన్ని
కొనుక్కోవద్దు పొగాకు
సేవనం
పలు రకాల క్యాన్సర్లకు
కారణమైంది
చేతులు మార్చి నీవు
నములుతున్న గుట్కా
నీ నోటిని రోగాల పుట్టగా
మార్చుతుంది
వైద్యం కొరకు చేసే ఖర్చులు
పెరిగి ఆర్థిక భారం భరించలేక
ఆత్మహత్యలు పెరిగి మానవ
వనరులు తరిగి శ్రామిక మార్కెట్లో
శ్రమ శక్తి కొరత రాజ్యమేలుతుంది
పొగ తాగడమంటె
చావునొట్లే తల పెట్టడమే
స్మోకింగ్ రాయుళ్లు కొవిడ్
బారిన పడి మృత్యువాత
పడ్డారు
ఓ మానవా?
పొగాకు మానుకో
గుండె ఊపిర తిత్తుల
బలం పెంచుకో
యోగా ప్రాణాయామంతో
రోగనిరోధకతను సాధించుకో
పొగ వద్దు ఆరోగ్యమే ముద్దు
పొగాకు వినియోగం వద్దు
యువత విద్యార్థులు
పొగాకు రహిత సమాజ
స్థాపనకు ఉద్యమించాలి
పొగాకు వాడకం తగ్గిద్ధాం
పలు రకాల రోగాలకు
కళ్లెం వేద్దాం
పొగాకు వాడకం మీద
ఖర్చు తగ్గిద్దాం
దశాబ్ద కాలం పాటు
జీవితకాలాన్ని పెంచుదాం
ఆహారం కావాలి పొగాకు
కాదు అనేది నినాదం
కాకుండ జీవన విధానం
కావాలి
క్షణికమైన మత్తు కోసం
జీవితాన్ని ఫణంగా పెట్టకు
మృత్యు పాచికల ఆటలో
నువ్వు బలిగాకు
క్షణికానంధం కోసం ఆరోగ్యాన్ని
క్షీణింప చేసుకోకు పొగను వదిలి
కొత్త శ్వాసను అందుకో
ఊపిరితిత్తుల బలం పెంచుకో
పొగ వ్యసన సంకెళ్ళను
తెంచుదాం
సిగరెట్ ను విరిచేసి
గుట్కాను ఉమ్మేసి
స్వచ్ఛమైన గాలిని
గుండెల నిండా నింపుకో
పొగాకు పంట తగ్గిద్దాం
ప్రకృతి పర్యావరణాన్ని
రక్షిద్ధాం పొగాకు మానుదాం
కుటుంబ సౌభాగ్యం
ఆరోగ్యాన్ని సంపదను
పెంచుదాం
ఆరోగ్యాన్ని పంచుదాం
ఆరోగ్యమే మహాభాగ్యమనేది
నినాదం కాకుండా ప్రజల
జీవన విధానం కావాలి
ప్రపంచ పొగాకు వ్యతిరేక
దినోత్సవం 2026వ సం"
థీమ్ ఆకర్షణను బట్టబయలు
చేయడం నికోటిన్ ఒ పొగాకు
వ్యసనాన్ని అద్దుకోవడమే
లక్ష్యంగా పొగాకు రహిత
సమాజ స్థాపనకు
పౌరసమాజం ఉద్యమించాలి
ప్రజారోగ్య సంరక్షణకు
పాటుపడాలి



నేదునూరి కనకయ్య

# జిల్లాకు అదనంగా గిరిజన కళాశాల పీఎంహెచ్ హాస్టల్స్ మంజూరు చేయాలి




తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్ పటేల్.

కరీంనగర్ జిల్లాలో గిరిజన విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాస అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా ఒక బాలుర, ఒక బాలికల గిరిజన కళాశాల పీఎంహెచ్ (P M H) హాస్టల్‌ను మంజూరు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్ పటేల్ తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ పటేల్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో ముఖ్యమైన విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందిందని, జిల్లాలో డిగ్రీ, పీజీ, బీఈడీ, పాలిటెక్నిక్, నర్సింగ్, ప్రొఫెషనల్ కోర్సులతో పాటు అనేక ఉన్నత విద్యా సంస్థలు ఉండటంతో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల నుంచి మాత్రమే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి కూడా గిరిజన విద్యార్థులు పెద్ద సంఖ్యలో విద్యాభ్యాసం కోసం కరీంనగర్‌కు వస్తున్నారని తెలిపారు. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గిరిజన సంక్షేమ శాఖ వసతి సౌకర్యాలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో గిరిజన కళాశాల విద్యార్థుల కోసం కేవలం ఒక బాలుర, ఒక బాలికల పీఎంహెచ్ హాస్టల్ మాత్రమే ఉండటం వల్ల సీట్ల కొరత తీవ్రమైందన్నారు. అదే సమయంలో ఎస్సీ, బీసీ విద్యార్థుల కోసం జిల్లాలో అనేక హాస్టల్స్ అందుబాటులో ఉన్నప్పటికీ గిరిజన విద్యార్థుల కోసం తగిన స్థాయిలో హాస్టల్స్ లేకపోవడం ఆందోళనకరమని అన్నారు. ప్రస్తుతం ఉన్న హాస్టల్స్‌లో సామర్థ్యానికి మించి విద్యార్థులు నివసించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ప్రతి సంవత్సరం అనేక మంది అర్హులైన గిరిజన విద్యార్థులు హాస్టల్ సీట్లు పొందలేకపోతున్నారని తెలిపారు. దీంతో విద్యార్థులు ప్రైవేట్ గదులు అద్దెకు తీసుకుని అధిక ఖర్చులతో చదువులు కొనసాగించాల్సి వస్తోందని, పేద గిరిజన కుటుంబాలకు ఇది తీవ్రమైన ఆర్థిక భారంగా మారుతోందన్నారు. కొంతమంది విద్యార్థులు వసతి సౌకర్యాల లేమితో ఉన్నత విద్యకు దూరమవుతున్న పరిస్థితులు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన యువత విద్యా ప్రగతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, కరీంనగర్ జిల్లాలో వెంటనే అదనంగా ఒక బాలుర, ఒక బాలికల గిరిజన కళాశాల పీఎంహెచ్ హాస్టల్‌ను మంజూరు చేసి అవసరమైన భవనాలు, సిబ్బంది, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్య హక్కును ప్రతి గిరిజన విద్యార్థికి అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ డైరెక్టర్ హామీ ఇచ్చినట్లు నరేష్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వినోద్ నాయక్ పాల్గొన్నారు

# 26వ డివిజన్‌లో 'రేవంత్ అన్న కానుక - ఇందిరమ్మ చీర' పంపిణీ




26వ డివిజన్‌లో 'రేవంత్ అన్న కానుక - ఇందిరమ్మ సారి చీర' పంపిణీ కార్యక్రమం. 'ప్రజాపాలన - ప్రగతి నివేదిక'లో భాగంగా, కరీంనగర్ నగరంలోని 26వ డివిజన్ సుభాష్ నగర్ TNR ఫంక్షన్ హాల్‌లో స్థానిక కార్పొరేటర్ . వైద్యుల అంజన్ కుమార్ గారి ఆధ్వర్యంలో 'రేవంత్ అన్న కానుక - ఇందిరమ్మ చీరల పంపిణీ' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ & కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు . వి. అంజన్ కుమార్ గారు మాట్లాడుతూ, "రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోంది. మహిళా మణులను కోటీశ్వరులు చేయాలనే ధృఢ సంకల్పంతో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది. వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల చేత పెట్రోల్ బంకులు, బస్సులు, డి-మార్ట్ వంటి సూపర్ మార్కెట్ల నిర్వహణకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, వడ్డీ లేని రుణాలు వంటి పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తోంది. మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న మన ముఖ్యమంత్రి ని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మీరంతా నిండు మనసుతో ఆశీర్వదించాలని" కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి, కో-ఆప్షన్ సభ్యురాలు చిగురి వెంకటమ్మ హాజరయ్యారు. వాడు ఆఫీసర్ రాకేష్, మహిళా సంఘాల జూ దీప , RPలు విజయలక్ష్మి, చిగురు శ్రీలక్ష్మి, కనకలక్ష్మి, కళావతి పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు బి. సంతు, భూకంపాస్ భాను ప్రకాష్, చిరు మదన్ తదితరులతో పాటు డివిజన్‌కు చెందిన మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అకాల వర్షం...అపార నష్టం



**జనసైన్యం సిటి**

అన్నదాతలు అరుగాలం శ్రమించి పండిచిన పంటలు అకాల వర్షం గాలి వాన బీభత్సంతో నిట మునిగి అపార నష్టం జరిగింది. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్,తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండపుర్,వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్,ఎర్రాపుర్ గ్రామలలో మంగళవారం రాత్రి గాలివాన భివత్సం తో చెతికి వచ్చి కోనుగోలు కేంద్ర లలో విక్రయానికి ఉన్న వరి ,మెక్కజోన్న, నువ్వు కూప్పలు తడిసాయి,పలు చోట్ల రాళ్ళ పిడుగులు పడ్డాయి. మామిడి కాయలు నెల రాలయి,పలు చోట్ల విధ్యుత్ వైర్లు చెట్లు కోమ్ములు విరిగి పఢ్డాయి. బుధవారం ఎఇ సతిష్ సిబ్బందితో కలిసి మరమ్మతులు చేయించారు మండలంలో 18 విధ్యుత్ స్తంభాలు విరిగిపడ్డట్టు అంచనా వేశారు. అకాల వర్షం తో మండలం లో బారి నష్టం జరిగింది. కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కుప్పల్లో నిల్లు నిలిచాయి. కొనుగోలు చేసి తుకం వేసిన దాన్యం బస్తాలు తడిసి ముద్దయ్యాయి.దింతో రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతూ దాన్యం రాశులను కాపాడుకునే ప్రయత్నంలో ఉన్నారు. కొనుగోలు వేగవంతం చేసి ధాన్యాన్ని మెలకు తరలించాలని రైతులు కోరుతున్నారు.

# పడేదాకా పట్టించుకోరా..?





కరీంనగర్ కోర్టుకు ఎదురుగా ఏర్పాటు చేసిన స్మార్ట్ సిటీ బస్సు షెల్టర్ ప్రమాదకరంగా మారింది. మంగళవారం రాత్రి ఈదురు గాలుల బీభత్సానికి రోడ్డు వైపునకు వంగిపోయింది. ఎప్పుడూ బస్సులు, ఇతర వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో బస్ షెల్టర్ ఇలా వంగిపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ షెల్టర్కు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

## విత్తనం ' కథా సంపుటికి రజినిశ్రీ రాష్ట్ర స్థాయి సాహిత్య పురస్కారం

**జనసైన్యం సిటి**

జాతీయ సాహిత్య పరిషత్ కరీంనగర్ జిల్లా శాఖ ప్రతి ఏటా ప్రతిష్ఠాత్మకంగా ఇచ్చే రాష్ట్రస్థాయి రజనిశ్రీ సాహిత్య పురస్కారం 2026 సంవత్సరానికి గాను రాజన్నసిరిసిల్లా జిల్లాకు చెందిన ప్రముఖ కథకులు, సినీ రచయితలిపెద్దింటి అశోక్ కుమార్ రచించిన విత్తనం' కథా సంపుటి ఎంపికైనట్టు పురస్కార కమిటీ కన్వీనర్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ IAS, మరియుజాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు గాజుల రవీందర్, కార్యదర్శి నంది శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ స్తంభంకాడి






గంగాధర్,కోశాధికారి ముత్తినేని శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ పోటీలకు ఉభయ రాష్ట్రాల నుంచి 58 కథా సంపుటాలు వచ్చాయని, వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ద ప్రతిష్టులైన ముగ్గురు న్యాయ నిర్ణేతల ఎంపిక మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా, భీముని మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన ప్రముఖ కథకులు సినీ రచయిత పెద్దింటి అశోక్ కుమార్ రచించిన విత్తనం కథా సంపుటి ఎంపికైనట్టు పురస్కార కమిటీ కన్వీనర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ వివరించారు.త్వరలో జరగనున్న కార్యక్రమంలో పురస్కార ప్రదానం మరియు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## కరీంనగర్ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షునిగా కొరివి అరుణ్ కుమార్



**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షునిగా కొరివి అరుణ్ కుమార్ మరోసారి నియమితులయ్యారు. న్యూఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయం ఇందిరా భవన్‌లో జరిగిన దక్షిణాది రాష్ట్రాల జిల్లా అధ్యక్షుల సమావేశంలో ఈ నియామకం జరిగింది. ఏఐసిసి ఎస్సీ విభాగం జాతీయ అధ్యక్షులు రాజేంద్రపాల్ గౌతమ్, ఎస్సీ విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా కొరివి అరుణ్ కుమార్ నియామక పత్రాన్ని అందుకున్నారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన జిల్లా అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రెండవసారి కరీంనగర్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షునిగా నియమించిన డా. కవ్వంపల్లి సత్యనారాయణ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం కి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.డా. కవ్వంపల్లి సత్యనారాయణ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కరీంనగర్ జిల్లాలో ఎస్సీ విభాగం అభ్యున్నతికి కృషి చేస్తానని, జిల్లా విభాగాన్ని రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానంలో నిలుపుతానని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో అందరినీ కలుపుకొని జిల్లా స్థాయి కమిటీలు వేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడతానని తెలిపారు.

## సామాజిక పెన్షన్ మంజూరు విధానంలో సాంకేతిక సమస్యలను సవరించండి.!

**జనసైన్యం సిటి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత (పెన్షన్) పథకంలో వృద్ధ దంపతుల్లో ఒకరు మరణించిన సందర్భంలో తక్షణ సహాయం అందించే విధానంలో సాంకేతిక మార్పులు చేయవలసిందిగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి రాష్ట్ర ప్రభుత్వానికి బుధవారం లెటర్ ద్వారా విన్నవించారు.

రాష్ట్రం లో అమలు చేస్తున్న వివిధ రకాలైన సామాజిక పెన్షన్ లకు సంబంధించి, వృద్ధులు, విధవులు, వికలాంగులు మరియు ఇతరులకు అందిస్తున్న పెన్షన్లలో జరుగుతున్న సాంకేతిక పొరపాటును ప్రభుత్వం దృష్టిలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టవలసిందిగా లెటర్ ద్వారా కోరుతున్నట్లు పేర్కొన్నారు.ముఖ్యంగా సహకార సంఘాలకు సంబంధించిన లబ్ధిదారులు ప్రతి నెలా తమ పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారు.ప్రధాన అంశం ఏమిటంటే, వృద్ధ దంపతుల్లో ఒకరు మరణించినప్పుడు, ఉదాహరణకు భర్త మరణించిన సందర్భంలో, భార్య అర్హత మేరకు తక్షణమే పెన్షన్ పొందే హక్కు కలిగి ఉంటుంది. ప్రస్తుతం భర్త ఓఏపీ (వృద్ధాప్య పెన్షన్) పొందుతున్నట్లయితే, ఎంపిడివో లాగిన్ ద్వారా 'Transfer of Pension Option" ద్వారా విడో పెన్షన్ భార్యకు మంజూరు చేయబడుతోంది.అయితే వికలాంగుల పెన్షన్, టాడి టాపర్ పెన్షన్ మరియు ఇతర రకాల పెన్షన్లు (పురుషులు పొందుతున్న ఇతర పెన్షన్లు) ఎంపీడీఓ లాగిన్ ద్వారా బదిలీ కావడం లేదు. దీనివల్ల పెన్షన్ పొందే భర్త మరణించిన మహిళలకు ఏళ్ళు సంవత్సరాలు గడుస్తున్నా కూడా పెన్షన్ మంజూరు కావడం లేదు.కొత్త పెన్షన్లు మంజూరు అయ్యే వరకు, పాత పెన్షన్ బదిలీ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని అలాగే ప్రస్తుతం బదిలీ సదుపాయం కేవలం ఓఏపి పెన్షన్లకే పరిమితమై ఉండటంతో, ఇతర రకాల పెన్షన్లకు బదిలీ జరగడం లేదని లెటర్ లో పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు పలుమార్లు తెలియజేయబడింది.కాబట్టి భర్త చనిపోయిన మహిళలకు మంజూరు చేయబడే అన్ని రకాల పెన్షన్ల బదిలీ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించి,అర్హులైన లబ్ధిదారులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నట్లు లెటర్ లో పేర్కొన్నారు.

# నెహ్రూ ఆశయాలే మాకు స్ఫూర్తి




**జనసైన్యం సిటి**

భారత తొలి ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో స్మారక కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం హాజరై, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని సవరన్ స్ట్రీట్ లో పాత నెహ్రూ విగ్రహం ఉన్న ప్రాంతంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ , మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ , మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు ముఖ్య నాయకులు హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.

అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మేడిపల్లి సత్యం , అంజన్ కుమార్ మాట్లాడుతూ భారతదేశం మొట్టమొదటి ప్రధానమంత్రి అదే విధంగా జాతీయ ఉద్యమంలో మహాత్మా గాంధీతో కలిసి పోరాటం చేసిన జవహర్ లాల్ నెహ్రూ గారి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. జవహర్ లాల్ నెహ్రూ గారు స్వాతంత్ర ఉద్యమంలో 10 సంవత్సరాలకు పైగా జైలు జీవితం గడిపి స్వాతంత్ర సముపార్జనలో కీలకపాత్ర వహించిన గొప్ప నాయకుడు జవహర్లాల్ నెహ్రూ , ఒక గొప్ప సంపన్న కుటుంబంలో పుట్టి ఈ దేశం కోసం సర్వం త్యాగం చేసిన మహనీయులు, ఈ దేశం బాగుపడాలని ఉద్యమం చేపట్టి, స్వాతంత్ర్య అనంతరం ఈ దేశం మొట్టమొదటి ప్రధానిగా బాధ్యతలు చేపట్టి నాడు ఈ దేశంలో గుండు సూది కూడా తయారు కాని పరిస్థితుల్లో పంచవర్ష ప్రణాళికలను నెలకొల్పి బాక్రనంగల్ ప్రాజెక్టు, నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్ట్ లాంటి ఎన్నో సాగు త్రాగునీటి ప్రాజెక్ట్ లు నిర్మించి, నిర్మాణ దశలోనే కానీ స్వయంగా వాటిని పరిశీలించి పర్యవేక్షించి నేటికీ ఎంతో మన్నిక గల ప్రాజెక్టుగా ఉండడం వారి పని తనానికి నిదర్శనం. ఐఐటీలు, ఎయిమ్స్ ఇలా చెప్పుకుంటూ పోతే జవహర్లాల్ నెహ్రూ ఈ దేశాన్నీ అభివృద్ధి పథంలో నడిపించడానికి చేపట్టిన ఆలోచనలు సంస్కరణలు ఎన్నో ఉన్నాయి, వారి ఆశయ సాధన కోసం ఈరోజు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు శ్రీమతి సోనియా గాంధీ గాని రాహుల్ గాంధీ కానీ నిరంతరం దేశ అభ్యున్నతి కోసం అభివృద్ధి కోసం పోరాడుతున్నారు, కాంగ్రెస్ పార్టీషనులమైన మేమంతా వారి ఆశయ సాధన కోసం వారు చెప్పిన బాటలో నడుస్తూ పార్టీ పటిష్టత కోసం ప్రజా సేవ కోసం కృషి చేస్తున్నాము ఈ సందర్భ జవహర్ లాల్ నెహ్రూ గారిని స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమాలలో నాయకులు ఎండి తాజ్, మడుపు మోహన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, ఉప్పుల అంజనీ ప్రసాద్, సరిల్ల ప్రసాద్, వరాల నర్సింగం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అహమ్మద్ అలీ,అబ్దుల్ రహమాన్, వంగల విద్యాసాగర్, సువీన్ యాదవ్, మూల రవీందర్ రెడ్డి, రూపు రెడ్డి శ్రీనివాసరెడ్డి, గడప శ్రీనివాస్, సరిల్ల రతన్ రాజు, నిహాల్, కంకణాల అనిల్, విక్టర్, అమీర్, ఇమ్రాన్, కుంభాల రాజు కుమార్,శిల్ప, లాయికు, సత్తినేని శ్రీకాంత్, మేకల నరసయ్య, గడ్డం శ్రీరామ్,మంద మహేష్,మాజీద్ అలీ ఖాన్, వీరదేవేందర్, ఇమ్రాన్ గని, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసి.

**జనసైన్యం సిటి**




భారతదేశంలోనే కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచేందుకు 1920లో మొట్టమొదటి కార్మిక సంఘంగా ఏఐటీయూసి ఆవిర్భవించిందని మాజీ ఎమ్మెల్యే,మహాసభల ఆహ్వాన సంఘం చీఫ్ ప్యాట్రన్ చాడ వెంకటరెడ్డి అన్నారు.

బుధవారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏఐటీయూసి తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను పురస్కరించుకొని ఆహ్వాన సంఘం రూపొందించిన లోగో ను ఆహ్వాన సంఘం ప్యాట్రన్ కలవేన శంకర్,ఆహ్వాన సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్, టేకుమల్ల సమ్మయ్య,కోశాధికారి కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ లతో కలిసి చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు.

విలేకరుల సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి కార్మిక సంఘంగా ఆవిర్భవించిన ఏఐటీయూసీ భారత దేశ స్వాతంత్ర్యం కోసం కార్మిక వర్గాన్ని,ఉద్యోగ వర్గాన్ని ఐక్యం చేసి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నదని,సంఘటిత అసంఘటిత రంగాలకు చెందిన కార్మిక వర్గానికి ఆశాజ్యోతి గా నిలిచిందని శ్రమకు తగ్గ ఫలితం కావాలని,పని గంటలు తగ్గించాలని, వేతనాలు పెంచాలని, కనీస వేతనాల కోసం నాటి నుంచి నేటి వరకు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ఎంతోమంది కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపి అనేక చట్టాలు తీసుకువచ్చిన కార్మిక సంఘమని,చట్టాలు తీసుకురావడంతో పాటు వారి హక్కులను కూడా కాపాడిన సంఘం ఏఐటీయూసి అన్నారు. ఎన్నో ఏళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను,చివరికి సమ్మె చేసే హక్కును కూడా కాలరాయడానికి బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని, నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కార్పోరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల, కర్షకుల వ్యతిరేకిగా మారాడని, ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సంస్కరణల పేరుతో రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లుగా చేసి కార్మికులకు తీరని అన్యాయం చేశాడని విమర్శించారు. కార్మిక వర్గానికే కంచుకోటగా నిలిచే కరీంనగర్ జిల్లాలో సెప్టెంబర్ మాసంలో తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసి నాలుగవ మహాసభలు జరగనున్నాయని, కార్మిక వర్గం భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకునేందుకు కరీంనగరే వేదిక అవుతుందని, ఈ మహాసభల విజయవంతం కోసం ఉమ్మడి జిల్లా కార్మిక వర్గం దాని అనుబంధ సంఘాలు చేయాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. రైతుల ధాన్యం కొనుగోలు చేసి,అకాల వర్షానికి ధాన్యం తడవడంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి. రైతులు కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చి కోసి ధాన్యాన్ని అమ్ముకునే సమయంలో పాలక ప్రభుత్వాలు సరైన సమయానికి వాటిని కొనుగోలు చేయడం లేదని,అకాల వర్షాలకు దాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉందని చాడ వెంకటరెడ్డి అన్నారు.తీవ్రమైన ఎండలు మండిపోవడం మూలంగా వంద మందికి పైన వడదెబ్బతో మృతి చెందారని, రైతులు ఎండకు ఎండుతూ వర్షానికి నాన్నతో తీవ్రమైన అవస్థలు పడుతున్నారని, ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతుందని గన్ని బ్యాగులు, హమాలీల కొరత ఉండడం మూలంగా ఆలస్యం అవుతుందని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసి ఎఫ్.సి.ఐ గోడౌన్ లో నిల్వ ఉంచాలని, మినిమం సపోర్ట్ ప్రైస్ ఇవ్వాలని, రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు చొరవ చూపాలని, మక్కలు పూర్తిగా కొనుగోలు చేయక డబ్బులు ఇవ్వకపోవడం మూలంగా రైతులు అనేక ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సమైక్య స్ఫూర్తికి విరుద్ధంగా బిజెపి ప్రభుత్వం పరిపాలిస్తుందని బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒకరకంగా, ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను ఒకరకంగా చూస్తూ వివక్షత చూపుతుందని, ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే ప్రజలపై పన్నుల భారం బిజెపి ప్రభుత్వం మోపిందని, పెట్రోల్ డీజిల్ ధరలు, వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి సామాన్యుల పై పెను భారం వేసిందని అన్నారు. కార్పొరేటు పెట్టుబడిదారులకు మొండి బకాయిలు మాఫీ చేస్తూ,సబ్సిడీలు ఇస్తూ వారికి మేలు చేస్తుందని, లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలపై భారం పడే విధంగా బిజెపి పరిపాలన కొనసాగుతుందని వెంకటరెడ్డి విమర్శించారు.

ఈ విలేకరుల సమావేశంలో మహాసభల ప్యాట్రన్ కలవేన శంకర్, ఆహ్వాన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్, టేకుమల్ల సమ్మయ్య,కోశాధికారి కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,ఆహ్వాన సంఘం నాయకులు పొనగంటి కేదారి,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజు,కాశెట్టి లక్ష్మయ్య, పిట్టల సమ్మయ్య,వెల్దశేడి దామోదర్,పిట్టల శ్రీనివాస్,బెజ్జంకి కాళిదాస్,అల్లేపు రాజు, కేంసారం నర్సయ్య, పి.శ్రీనివాస్,జక్కుల ఆగయ్య,బాగోతం వీరయ్య,ఎం.తిరుపతి, పి.కొమురయ్య,గందే కొమురయ్య, మహేందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# 12 ఏళ్ళ మోదీ పాలనపై : యువత లేవనెత్తే ప్రశ్నలు.



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.

దేశాన్ని "విశ్వగురు"గా మారుస్తామని, ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, మహిళలకు భద్రత కల్పిస్తామని, అవినీతిని అంతం చేస్తామని గొప్ప హామీలతో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం పన్నెండు సంవత్సరాలు పూర్తిచేసుకుంది. కానీ ఈ కాలాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే దేశ ప్రజలకు కనిపిస్తున్నది అభివృద్ధి ప్రకటనల కాంతి కాదు, పెరిగిన ధరల మంటలు, నిరుద్యోగపు నిరాశ, పన్నుల భారం, అప్పుల ఊబి, ప్రజాస్వామ్య హక్కుల క్షీణత, సామాజిక అసమానతల విస్తరణ. అధికార ప్రచార యంత్రాంగం విజయ గాథలు వినిపిస్తున్నప్పటికీ, నేలమీద సామాన్యుడి జీవిత గణాంకాలు మాత్రం వేరే కథ చెబుతున్నాయి.

2014లో అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పడిపోయినా దేశ ప్రజలకు దాని ప్రయోజనం అందలేదు. పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ఎక్సైజ్ పన్నులను పెంచుతూ ప్రభుత్వాలు ఖజానా నింపుకున్నాయి. ఫలితంగా రవాణా ఖర్చులు పెరిగి ప్రతి వస్తువు ధరపై దాని ప్రభావం పడింది. నేడు కూరగాయల నుంచి వంటనూనెల వరకు, పాలు నుంచి పప్పుల వరకు ప్రతి నిత్యావసర వస్తువు సామాన్యుడికి భారంగా మారింది. ఒక మధ్యతరగతి కుటుంబం నెలవారీ ఖర్చులు గత దశాబ్దంలో దాదాపు రెట్టింపు అయ్యాయి. జీతాలు పెరిగిన వేగం కంటే ధరలు పెరిగిన వేగం ఎక్కువ కావడంతో ప్రజల కొనుగోలు శక్తి క్షీణించింది. దేశ ఆర్థిక వ్యవస్థ పెరుగుతోందని చెప్పే ప్రభుత్వం, ఎందుకు కోట్లాది కుటుంబాలు అప్పులపై ఆధారపడే పరిస్థితికి చేరుకున్నాయో సమాధానం చెప్పలేకపోతున్నది.

పన్నుల వ్యవస్థలో కూడా ఇదే పరిస్థితి. జీఎస్టీని "ఒక దేశం -- ఒక పన్ను"గా ప్రచారం చేసినా, వాస్తవానికి అది చిన్న వ్యాపారులను, మధ్యతరగతిని తీవ్ర ఒత్తిడికి గురిచేసింది. పేదవాడు కొనుగోలు చేసే సబ్బుపై, పెన్నుపై, బట్టలపై, భోజనంపై కూడా పన్ను. కానీ భారీ కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రాయితీలు. కార్పొరేట్ పన్ను తగ్గింపులతో పెద్ద కంపెనీల లాభాలు పెరిగినా, సాధారణ ఉద్యోగుల వేతనాలు స్థిరంగానే ఉన్నాయి. ఒకవైపు ప్రజల నుంచి భారీ పన్నుల వసూళ్లు, మరోవైపు ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణ. ఇది సంక్షేమ ఆర్థిక విధానం కాదు, సంపదను పై వర్గాల చేతుల్లో కేంద్రీకరించే విధానం అని విమర్శకులు అంటున్నారు.

నిరుద్యోగం ఈ కాలపు అత్యంత పెద్ద సామాజిక విషాదంగా మారింది. డిగ్రీలు, ఇంజనీరింగ్ సర్టిఫికెట్లు చేతిలో ఉన్నా ఉద్యోగాలు లేని యువత దేశవ్యాప్తంగా లక్షల్లో ఉంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ వంటి సంస్థల నివేదికలు యువ నిరుద్యోగం ప్రమాదకర స్థాయికి చేరిందని చెబుతున్నాయి. ప్రభుత్వ ఖాళీలు సంవత్సరాలుగా భర్తీ కాకుండా ఉన్నాయి. ఒక ఉద్యోగ నోటిఫికేషన్ వస్తే లక్షల మంది పోటీ పడుతున్న దృశ్యాలు దేశ ఆర్థిక అసమానతకు ప్రతీకలుగా మారాయి. పరీక్షలు రాస్తే పేపర్ లీకులు, నియామకాలపై కోర్టు కేసులు, సంవత్సరాల ఆలస్యం. విద్యార్థుల శ్రమను మోసం చేసే ఈ వ్యవస్థ యువతలో తీవ్ర మానసిక ఒత్తిడిని పెంచింది. నిరుద్యోగంతో ఆత్మహత్యలు పెరుగుతున్నాయని జాతీయ నేర గణాంకాలు చెబుతున్నాయి. ఉద్యోగాల కోసం చదివిన తరానికి ప్రభుత్వం అందించినది నిరాశ, వలస, తాత్కాలిక కాంట్రాక్ట్ పనులే అన్న విమర్శ బలపడుతోంది.

వ్యవసాయ రంగం పరిస్థితి మరింత ఆందోళనకరం. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పినా, ఎరువులు, విత్తనాలు, డీజిల్, పురుగుమందుల ధరలు అమాంతం పెరిగాయి. కనీస మద్దతు ధరలపై రైతుల నిరసనలు దేశ రాజధానిని నెలల తరబడి కుదిపేశాయి. మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవాల్సిన పరిస్థితి రావడం రైతాంగ అసంతృప్తికి పెద్ద ఉదాహరణ. రైతు ఆత్మహత్యలు తగ్గలేదనే గణాంకాలు గ్రామీణ సంక్షోభాన్ని బహిర్గతం చేస్తున్నాయి. పంట పండించిన రైతుకంటే మధ్యవర్తి, కార్పొరేట్ కంపెనీ ఎక్కువ లాభపడే విధంగా వ్యవస్థ మారుతోందన్న ఆందోళన పెరుగుతోంది.

మహిళా భద్రత విషయంలో అధికార పార్టీ నినాదాలు, నేలమీద వాస్తవాలు పూర్తిగా విరుద్ధంగా కనిపిస్తున్నాయి. అత్యాచారాలు, లైంగిక వేధింపులు, గృహహింస కేసులు నిరంతరం పెరుగుతున్నాయి. మహిళలపై జరిగిన ఘోర సంఘటనలపై వేగంగా స్పందించాల్సిన ప్రభుత్వాలు చాలాసార్లు రాజకీయ లెక్కలతో వ్యవహరించాయన్న విమర్శలు వచ్చాయి. మణిపూర్‌లో నెలల తరబడి కొనసాగిన హింస, మహిళలపై జరిగిన దారుణాలు దేశాన్ని కుదిపేశాయి. అయినప్పటికీ అధికార యంత్రాంగం ఆలస్యంగా స్పందించిందనే అభిప్రాయం విస్తృతంగా వ్యక్తమైంది. "బేటీ బచావో" నినాదం ఉన్నా, నేలమీద మహిళల భద్రతకు కావాల్సిన పోలీసు సంస్కరణలు, వేగవంతమైన న్యాయవ్యవస్థ, సామాజిక అవగాహనలో పెద్ద మార్పులు కనిపించలేదు.

దేశ ఆర్థిక వ్యవస్థను మరోవైపు భారీ అప్పులు వెంటాడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ అప్పులు చరిత్రలో ఎన్నడూ లేనంతగా పెరిగాయి. అప్పు తీసుకుని అభివృద్ధి చేయడం తప్పు కాదు. కానీ ఆ అప్పుల ఫలితం ప్రజల జీవితాల్లో కనబడకపోతే ప్రశ్నలు రావడం సహజం. నిరుద్యోగం తగ్గలేదు, విద్యా-వైద్య రంగాలకు తగిన కేటాయింపులు పెరగలేదు, గ్రామీణ ఆదాయాలు బలపడలేదు. అయితే భారీ విగ్రహాలు, కార్పొరేట్ ప్రాజెక్టులు, ఎన్నికల ప్రచార ఖర్చులు మాత్రం పెరిగాయి. వడ్డీల చెల్లింపులకే లక్షల కోట్ల రూపాయలు వెళ్తున్న పరిస్థితి భవిష్యత్ తరాలపై ఆర్థిక భారాన్ని మోపుతోంది.

రూపాయి విలువ క్షీణత కూడా ఆర్థిక బలహీనతకు సంకేతంగా మారింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి పడిపోవడం దిగుమతి ఖర్చులను పెంచి మరింత ద్రవ్యోల్బణానికి దారితీస్తోంది. విదేశీ పెట్టుబడులు వచ్చినప్పటికీ, తయారీ రంగంలో ఆశించిన స్థాయి ఉద్యోగాలు రాలేదు. "మేక్ ఇన్ ఇండియా" భారీ ప్రచార నినాదంగా నిలిచినా, చైనా నుంచి దిగుమతులపై ఆధారపడే పరిస్థితి పూర్తిగా తగ్గలేదు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నోట్ల రద్దు, జీఎస్టీ అమలు, కోవిడ్ లాక్‌డౌన్‌ల వల్ల తీవ్ర దెబ్బతిన్నాయి. లక్షల చిన్న వ్యాపారాలు మూతపడ్డాయని వివిధ వ్యాపార సంఘాలు పేర్కొన్నాయి.

నోట్ల రద్దు నిర్ణయం ఇప్పటికీ దేశ ఆర్థిక చరిత్రలో అత్యంత వివాదాస్పద ఘట్టంగా నిలిచింది. నల్లధనం నిర్మూలన, నకిలీ కరెన్సీ నియంత్రణ పేరుతో తీసుకున్న ఆ నిర్ణయం చిన్న వ్యాపారాలు, అసంఘటిత రంగ కార్మికులను తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టింది. చివరకు దాదాపు మొత్తం నగదు బ్యాంకింగ్ వ్యవస్థలోకి తిరిగి రావడంతో ఆ నిర్ణయ లక్ష్యాలపైనే ప్రశ్నలు తలెత్తాయి. కోవిడ్ కాలంలో ఆకస్మిక లాక్‌డౌన్ వల్ల లక్షల వలస కార్మికులు నడుచుకుంటూ స్వగ్రామాలకు వెళ్లిన దృశ్యాలు ప్రపంచాన్ని కలచివేశాయి. ఆర్థిక ప్రణాళిక కంటే ప్రచార రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు అప్పుడే బలపడ్డాయి.

ప్రజాస్వామ్య హక్కులు, పత్రికా స్వేచ్ఛ, దర్యాప్తు సంస్థల వినియోగంపై కూడా తీవ్రమైన విమర్శలు వచ్చాయి. ప్రభుత్వాన్ని ప్రశ్నించే జర్నలిస్టులు, కార్యకర్తలు, ప్రతిపక్ష నాయకులపై కేసులు పెరిగాయని అంతర్జాతీయ నివేదికలు సూచించాయి. పత్రికా స్వేచ్ఛ సూచీలో భారత స్థానం పడిపోవడం యాదృచ్ఛికం కాదు. సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలను దేశద్రోహం,



యాంటీ నేషనల్ ముద్రలతో అణచివేయాలనే ధోరణి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని మేధావులు హెచ్చరిస్తున్నారు. పార్లమెంటులో చర్చల కంటే ఆర్డినెన్సులు, దర్యాప్తు సంస్థల దాడులు ఎక్కువగా కనిపిస్తున్నాయనే విమర్శ ఉంది.

సామాజిక విభజనలు కూడా ఈ కాలంలో తీవ్రమయ్యాయి. మతం, కులం, భాష ఆధారంగా ద్వేష రాజకీయాలు పెరిగాయి. ఎన్నికల సమయంలో సామాజిక ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రసంగాలు సాధారణమయ్యాయి. మైనారిటీలలో భద్రతాభావం తగ్గిందని పలు మానవహక్కుల సంస్థలు నివేదించాయి. నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి గుర్తింపు మతతత్వ రాజకీయాలను ఉపయోగిస్తున్నారనే విమర్శ బలపడుతోంది.

దౌత్యరంగంలో కూడా ప్రచారానికి తగ్గ ఫలితాలు కనిపించడం లేదని విమర్శకులు చెబుతున్నారు. పొరుగు దేశాలతో సంబంధాలు ఉద్రిక్తంగా మారడం, చైనా సరిహద్దు ఉద్రిక్తతలు, అంతర్జాతీయ వేదికలపై వ్యూహాత్మక ఒత్తిడులు పెరగడం ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ పర్యటనలు ఎక్కువైనా, దేశీయ ప్రయోజనాల పరిరక్షణలో ఆశించిన ఫలితాలు కనిపించడం లేదనే విమర్శ ఉంది.మన ఇరుగు పొరుగు దేశాలతో సంబంధాలు గతంలో కంటే గణనీయంగా క్షీణించాయి. ఒకప్పుడు భారత్ కు మిత్ర దేశాలు ఇప్పుడు చైనా వలలో చిక్కాయి.

ఇవన్నీ కలిపి చూస్తే ఎన్డీయే పాలన భారతదేశాన్ని ప్రకటనల ఆధారిత రాజకీయ వ్యవస్థగా మార్చిందనే అభిప్రాయం బలపడుతోంది. భారీ ఈవెంట్లు, ఆకర్షణీయ నినాదాలు, నిరంతర గోదీ ప్రచారం తప్ప... ఇవి వాస్తవ సమస్యలను దాచలేవు. ప్రజలకు అవసరమైనది మోదీ ఫొటోలు కాదు, ఇతర దేశాధినేతల కౌగిలింతల వీడియోలు కావు.యువతకు  స్థిరమైన ఉద్యోగాలు కావాలి. భారీ ప్రసంగాలు కాదు. అందుబాటు ధరలు కొవాలి.  మతరాజకీయాలు కాదు. భద్రతా కావాలి. కార్పొరేట్ లాభాలు కాదు, సామాజిక న్యాయం కావాలి.

"మోదీ..మోదీ..." అంటూ మీడియా భజన మండలి నినాదాలు కాదు.ప్రజలకు విద్యా, ఉద్యోగం, ఉపాధి, ఆరోగ్యం, రక్షణ కావాలి. దేశ భవిష్యత్తు కేవలం జీడీపీ గణాంకాలతో నిర్ణయించబడదు. ఒక యువకుడికి ఉద్యోగం దొరికిందా? ఒక రైతు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోకుండా బతుకుతున్నాడా? ఒక మహిళ రాత్రి భయంలేకుండా బయటికి వెళ్లగలుగుతున్నదా? ఒక మధ్యతరగతి కుటుంబం అప్పులేకుండా నెల గడపగలుగుతున్నదా? ప్రజాస్వామ్యంలో అసలు అభివృద్ధి కొలమానం ఇవే. ఈ ప్రశ్నలకు సమాధానాలు ప్రతికూలంగా ఉంటే, ఎంతటి ప్రచార యంత్రాంగం ఉన్నా పాలన విజయవంతమైందని చెప్పడం కష్టం. ప్రజాస్వామ్యంలో చివరికి చరిత్ర గుర్తుంచుకునేది ప్రకటనలను కాదు, ప్రజల జీవితాల నాణ్యతను.



# రన్నింగ్ కాలమ్

ఒకరిద్దరు సరిపోరు
నలుగుర్ని కనాలట
భవిష్యత్తుకై బాబు
చెప్పిందే వినాలట

నొప్పులు తీసే తల్లికి
ఉండాలి కదా ఇష్టం
ప్రభుత్వానిదేనా మరి
పెంచి పోషించే కష్టం



-పెనుగొండ
బసవేశ్వర్..

## బీజేవైఎం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి



**జనసైన్యం సిటి**

భారతీయ జనతా పార్టీ యువజన విభాగం (బీజేవైఎం) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేసింది. బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ,కేంద్రమంత్రి బండి సంజయ్ ,జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి కి , తన నియమకానికి సహకరించిన జిల్లా రాష్ట్ర నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. బీజేవైఎం బలోపేతానికి కృషి చేస్తూ,రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి,నిరుద్యోగ వ్యతిరేక విధానాలను ఎండగడతూ యువత పక్షాన కొట్లాడుతానని,యువతకు బీజేవైఎం పరంగా అండగా ఉంటామన్నారు.నరెడ్ల ప్రవీణ్ రెడ్డిది స్వస్థలం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చిన్నపాపయ్య పల్లె గ్రామం.గతంలో నరెడ్ల ప్రవీణ్ రెడ్డి ఏబీవీపీ 10 సంవత్సరాలు పూర్తి సమయకార్యకర్తగా,ఖమ్మం,వరంగల్,హైదరాబాద్ ల్లో, ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా పని చేసారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా,భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ గా,మంచిర్యాల అసెంబ్లీ ఇంచార్జ్ గా,వరంగల్ పశ్చిమ ఇంచార్జ్ గా,కరీంనగర్ అసెంబ్లీ మెంబర్షిప్ సహ ఇంచార్జ్ గా,కరీంనగర్ జిల్లా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ ఇంచార్జ్ గా పని చేసారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిథి అధ్యాపకుల మహా పాదయాత్ర విజయవంతంగా ముగింపు




**జనసైన్యం సిటి**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిథి అధ్యాపకుల ప్రధాన సమస్యలైన ఆటో రెన్యువల్, కన్సాలిడేటెడ్ వేతన విధానం, ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.50,000 వేతనం అమలు, ఉద్యోగ భద్రత సాధన కోసం చేపట్టిన మూడు రోజుల మహా పాదయాత్ర ఈ రోజు విజయవంతంగా ముగిసింది.ఈ పాదయాత్ర మే 25న యాదగిరిగుట్ట దేవాలయం వద్ద ప్రారంభమై, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అతిథి అధ్యాపకుల భాగస్వామ్యంతో కొనసాగింది.మొదటి రోజు యాదగిరిగుట్ట నుండి భువనగిరి వరకు,రెండవ రోజు భువనగిరి నుండి ఘట్కేసర్ వరకు,మూడవ రోజు ఘట్కేసర్ నుండి ఉప్పల్, అంబర్‌పేట్ మీదుగా హైదరాబాద్‌లోని గన్ పార్క్ అమరవీరుల స్మారక స్థూపం వరకు పాదయాత్ర సాగింది.ఈ సందర్భంగా అతిథి అధ్యాపకులు మాట్లాడుతూ, ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసి తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. విద్యా వ్యవస్థకు కీలకమైన పాత్ర పోషిస్తున్న అతిథి అధ్యాపకుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.మూడు రోజుల పాటు శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించిన ఈ మహా పాదయాత్రకు మద్దతు తెలిపిన ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, అధ్యాపక సంఘాలు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ పాదయాత్ర బృందం కృతజ్ఞతలు తెలిపింది. డాక్టర్ కొండగోర్ల చంద్రశేఖర్, నర్సింగ్ శంకరయ్య, త్రిపాటి వెంకట్ రెడ్డి , కిషోర్ రెడ్డి , గణేష్ బూచ్చి పాల్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వర రావు, నరేష్ .. పాల్గొన్నారు .– మహా పాదయాత్ర బృందం ఈ కార్యక్రమంలో రెగ్యులర్ అధ్యాపకుల సంఘం తరుపున మద్దతు తెలిపిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బ్రిజేష్ సార్, అధ్యక్షులు డాక్టర్ బి.శ్రీనివాస్ గౌడ్ గార్లకు గెస్ట్ లెక్చరర్ ల తరుపున ధన్యవాదాలు.

# మొక్కజొన్న కొనుగోళ్ళు వేగవంతం చేయాలి



**జనసైన్యం సిటి**

ఆరుగాలం కష్టించి, అనేక వ్యయ ప్రయాసాలకు ఓర్చి తాము పండించిన, వరి ధాన్యం, మొక్కజొన్న పంటలను అమ్ముకునేందుకు కొనుగోలు సెంటర్కు వచ్చిన రైతులకు 20 రోజులుగా నిరీక్షణ తప్పడం లేదనీ వెంటనే కొనుగోళ్ళు వేగవంతం చేయాలని, గన్నీ సంచుల కొరత నివారించాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రోజున చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులోని మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను సందర్శించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి గారికి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, మార్కెట్లో మధ్య దళారుల దోపిడిని అరికట్టాలని, రైతులకు సరిపడా గన్ని సంచులు తెప్పించాలని, తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న ప్రైవేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. వారం రోజుల్లో మార్కెట్లో ఉన్న దాన్యం మొక్కజొన్న పంటను పూర్తిగా కొనుగోలు చేస్తామని, రైతుల సమస్యలను పరిష్కరిస్తామని రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్ళు వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ చొప్పదండి మార్కెట్ కొనుగోలు సెంటర్లో అన్నదాతలు ఇబ్బందులు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే రైతుల సమస్యలు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అయ్యుండి కూడా రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనదన్నారు.కొనుగోలు సెంటర్లలో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతున్న స్థానిక శాసనసభ్యులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. వెంటనే జోక్యం చేసుకొని కొనుగోలు సెంటర్లలో సమస్యలు పరిష్కరించి రైతాంగానికి అండగా ఉండాలన్నారు. కొనుగోలు కేంద్రంలో 20 రోజులుగా రైతులు మార్కెట్లో జాగారం చేస్తున్నా, పట్టించుకునే ప్రజా ప్రతినిధులు, అధికారులు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి మొక్కజొన్న,ధాన్యం తడిసిందని, తడిసిన ధాన్యాన్ని మొక్కజొన్న పంటను ఎలాంటి కొర్రీలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంటాలు అయిన మొక్కజొన్న ను లోడింగ్ చేయకపోవడం మూలంగా బస్తాల వద్ద రోజుల తరబడి పడి కాపులు తప్పడం లేదన్నారు. వెంటనే కొనుగోళ్ళు యుద్ధ ప్రాతిపదికన జరపాలని, తూకం వేసిన బస్తాలు అదే రోజు లిఫ్ట్ చేయాలని డిమాండ్ చేశారు. గన్ని సంచుల కొరత తీవ్రంగా ఉందని, అధికారులే రైతులను గన్ని సంచులు తెచ్చుకోవాలని చెప్తున్నారని, విధి లేని పరిస్థితిలో రైతులు గన్ని సంచులు కొనుగోలు చేస్తున్నారన్నారు. సుతిలి దారం సైతం రైతే కొనుగోలు చేసుకునే పరిస్థితి రావడం సిగ్గుచేటు అన్నారు. అధికారులకు ముందస్తు ప్రణాళికలు లేకపోవడం మూలంగా పంటను మద్దతు ధరకు అమ్ముకోవడం కోసం మార్కెట్లో అన్నదాతలు ప్రతినిత్యం అరిగోస పడుతున్నారన్నారు. ముఖ్యంగా మార్క్ పేడ్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు.

–ఎద్దు ఏడ్చిన ఎవుసం'

–రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డది చరిత్రలో లేదన్నారు'

రవాణా కోసం లారీల సమస్య తీవ్రంగా ఉందని, జిల్లా అధికారులు జోక్యం చేసుకొని లారీల కొరతను తీర్చాలన్నారు. క్వింటాల్కు 15 రూపాయలు రవాణా చార్జీల కోసం అక్రమంగా వసూలు చేస్తున్నారని అన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాల్సిన జిల్లా అధికార యంత్రాంగం, మంత్రులు, ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నట్లనీ ప్రశ్నించారు. ఒకవైపు అకాల వర్షాలు పడుతున్న కొనుగోళ్ళు వేగవంతం చేయకపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. మార్కెఫెడ్ సిబ్బంది తగినంతగా లేకపోవడం మూలంగా కొనుగోళ్ళు ఆలస్యం అవుతున్నాయి అన్నారు. వెంటనే తగినంత సిబ్బందిని నియమించి కొనుగోళ్ళు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు తర్వాత రైతుల వేలిముద్రలు రాకపోవడం మూలంగా అనేక మంది రైతులు తాము పండించిన పంటను మద్దతు దరకు అమ్ముకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలిముద్రలకు ప్రత్యామ్నాయంగా ఐరిష్ తీసుకోవాలన్నారు.కొనుగోలు సెంటర్లలో సరిపడా సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఏలాంటి పైరవీలకు, రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా రైతుల పంటలను ప్రాధాన్యత క్రమంలో కొనుగోలు చేసి, కాటా వేయాలని డిమాండ్ చేశారు.

కనీస మద్దతు ధరకు, బహిరంగ మార్కెట్లో ధరకు సుమారు క్వింటాల్కు 500 నుండి600 వరకు వ్యత్యాసం ఉండడంతో మధ్య దళారులు రైతుల బలహీనతను ఆసరా చేసుకుని దోచుకుంటున్నారన్నారు. ఎప్పుడు లేని విధంగా రైతులకు నిబంధనలను విధించడం సిగ్గుచేటు అన్నారు.

మొక్కజొన్న ఎకరానికి 25 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని అధికారులు చెప్తున్నారని, ఎకరానికి 30 నుండి 40 క్వింటాళ్ల పంట రైతు చేతికి వస్తుందని మిగతా పంటను ఎక్కడ అమ్ముకోవాలో అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. నిబంధనలు తొలగించి రైతు పండించిన పంట మొత్తం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు సెంటర్లలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

కొనుగోలు కేంద్రాల్లో అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగానే ఉందని, జిల్లా అధికారులే ప్రతినిత్యం పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా, రైతులకు అండగా ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని, పది లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే కేంద్రం కొనుగోలు చేస్తుందని, మిగతా 30 లక్షల టన్నుల బియ్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటను ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు.రాష్ట్రంలో పండించిన ప్రతి పంటను కొనుగోలు చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. కొనుగోలు చేసే పాత్ర నుండి, విమర్శించే పాత్రకు రావడం బీజేపీ దివాలాకోరు రాజకీయ విధానాలకు నిదర్శనం అన్నారు.

ప్రారంభంలోనే విక్రయించిన వరి ధాన్యం ,మొక్కజొన్న పంటల డబ్బులు రైతుల అకౌంట్లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు.పంట పండించుటకు పెట్టుబడులు, కౌలు, కూళ్ళు ఇవ్వాల్సి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, మండల కన్వీనర్ గంగిపెల్లి కుమార్, మాఊరపు శ్రీనివాస్,మారం సత్తయ్య,అశోక్,గంగారం తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులను ఆదుకుంటాం

**జనసైన్యం సిటి**

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి.అకాల వర్షాలు, ఈదురు గాలలుతో ఇండ్లు, షెడ్లు కూలి నిరాశ్రయులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. బెజ్జంకి, గన్నేరువరం మండలాల్లో అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల దెబ్బతిన్న గ్రామాలను ఆయన మంగళవారం సందర్శించి బాధితులను పరామర్శించారు.



వడగళ్ల వాన, ఈదురు గాలుల బీభత్సవానికి బెజ్జంకి మండలం కల్లేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పై కప్పు కొట్టుకు పోయింది. దీంతో ఆ పాఠశాలలోని బల్లలపై ఉంచి పుస్తకాలు,బుక్కులు పూర్తి తడిచి ముద్దయ్యాయి. అలాగే గ్రామంలోని పలు రేకుల షెడ్లు కొట్టుకుపోయాయి. హైస్కూల్ ను సందర్శించి పరిస్థితి ప్రత్యక్షంగా చూసిన ఎమ్మెల్యే ఆ పాఠశాల హెడ్మాస్టర్ తో ఫోన్లో మాట్లాడారు. విషయం తెలిసి కూడా పాఠశాలను సందర్శించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలోని బాధిక కుటుంబాలను పరామర్శించి వారికి భరోసా కల్పించారు. ఎవరూ అధైర్య పడవద్దని, ప్రకృతి ప్రకోపానికి గురికావల్సి వచ్చినప్పుడు నష్టపోవడం జరుగుతుందని, ప్రభుత్వపరంగా అందరికీ అండగా ఉంటూ సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.అలాగే హైస్కూల్ పైకప్పు మరమ్మత్తులు చేపడతామని చెప్పారు.

గన్నేరువరం మండలం పారువెల్ల గ్రామంలో చెట్లు విరిగి యాళ్ళ మల్లవ్వ అనే మహిళ గాయపడగా,స ఆమెను ఎమ్మెల్యే పరామర్శించి వైద్య సహాయం అందించారు.

ఎమ్మెల్యే వెంట బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, కల్లెపల్లి, పారువెల్ల గ్రామాల పార్టీ అధ్యక్షులు ఆర్.రవీందర్,ఈ. రాజయ్య తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యేలి

గన్నేరువరం మండలం మాదాపూర్ లోని ఐకేపీ మక్కల కొనుగోలు కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్య డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యల గురించి పైఅధికారులతో మాట్లాడి మక్కలని వెంటనే కొనుగోలు చేసి గోదాములకు తరలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కల్లాల్లో తడిసి ముద్దయిన వడ్లు..



**జనసైన్యం సిటి**

సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంతో పాటు గోనపల్లి, ఇబ్రహీంనగర్ గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు గారు సందర్శించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో కన్నీళ్లు పెట్టుకుంటున్న రైతులను కలిసి.. అధైర్యపడొద్దని, అండగా ఉండి కొట్లాడతామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం సకాలంలో వడ్లు కొనకపోవడం వల్లే ఆరుగాలం పండించిన పంట తడిసి ముద్దయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

మాజీ మంత్రి హరీశ్ రావు గారి కామెంట్స్:

అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తమ బాధ్యతలను విస్మరించి రైతులను మోసపుచ్చుతూ నాటకాలు ఆడుతున్నాయి. వడ్లు, మక్కలు, సన్ ఫ్లవర్, శనగలు, జొన్నలు కొనమంటే కాంగ్రెస్ నాయకులు కేంద్రం మీద నెపం నెడుతున్నారు.మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉండి కూడా బీజేపీ వాళ్లు వడ్లు కొనాలని ఇక్కడ ధర్నాలు చేస్తున్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగాయని ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ వాళ్లు రోడ్డెక్కుతున్నారు.కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సీఐ లెవీ కోటాను, ఎరువుల కోటాను రాష్ట్రానికి సకాలంలో ఇవ్వకుండా బీజేపీ మోసం చేస్తుంటే, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ రైతులను గాలికి వదిలేసి ఇద్దరూ కలిసి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎరువులకు, వడ్ల కొనుగోళ్లకు ఏనాడూ ఇబ్బంది రాలేదు. ఆనాడు కేసీఆర్ గారు కాళేశ్వరం జలాలతో బంగారం లాంటి పంటలు పండిస్తే.. ఇవాళ కొనేవాడు లేక ఆ పంట అమ్ముకోవడం రైతులకు కష్టమైపోయింది.సాధారణంగా రోహిణీ కార్తె నాటికి వడ్ల కొనుగోళ్లు పూర్తవుతాయి. కానీ ఈ ప్రభుత్వం ఆన్ లైన్ ట్యాగింగ్, కొత్త రూల్స్ పేరుతో నెల రోజులు కాలయాపన చేయడం వల్లే నేడు ఈ దుస్థితి దాపురించింది.రాష్ట్రంలో 80% వడ్లు కొన్నాం అని ముఖ్యమంత్రి  హైదరాబాద్ లో ఏసీ రూముల్లో కూర్చుని చెబితే నిజాలు తెలియవు. ఏ మార్కెట్ కి పోయినా ఇంకా సగం ధాన్యం కల్లాల్లోనే ముగ్గుతోంది.అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని చూసి రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. తడిసిన వడ్లు రేపటికల్లా మొలకలు వచ్చి పగిలిపోతాయి. వెంటనే ముఖ్యమంత్రి గారు, మంత్రులు స్పందించి కలెక్టర్లు, తహసీల్దార్లు, డీఆర్డీఏ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ పెట్టి.. తడిసిన ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలి. ఎలాంటి ఆంక్షలు లేకుండా తడిసిన ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి.రైస్ మిల్లర్లు బస్తాకు 43 కిలోలు పెడితేనే దించుకుంటామని, లేకపోతే మిల్లుల దగ్గరకు రావొద్దని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్తే మీరే మిల్లర్లతో మాట్లాడుకోండని చేతులెత్తేస్తున్నారు.ఏ-గ్రేడ్ వడ్లను కూడా బీ-గ్రేడ్ కింద రాస్తూ ఎకరాకు రూ. 6700, అలాగే క్వింటాల్ కు 3 నుంచి 5 కిలోల తరుగు పేరుతో మరో రూ. 3000.. వెరసి ఒక్కో రైతు రెండు రకాలుగా వేలాది రూపాయలు నష్టపోతున్నాడు.రవాణా ఛార్జీలు, హమాలీ ఛార్జీలు, ట్రాక్టర్ల వెయిటింగ్ ఛార్జీలు, కాంటా డబ్బులు అన్నీ రైతుల నెత్తినే రుద్దుతూ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది.తొలుత 90 లక్షల టన్నులు కొంటామన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పుడు 70 లక్షలే కొంటాననడం సిగ్గుచేటు. రాష్ట్రంలో కోటి 40 లక్షల టన్నుల దిగుబడి వస్తుంటే, కేంద్రం కేవలం 51 లక్షల టన్నుల కోటానే ఇచ్చింది.బీజేపీ ఎంపీలు ఇక్కడ ధర్నాలు చేయడం కాదు.. ఢిల్లీకి వెళ్లి రాష్ట్రానికి కోటా పెంచేలా కొట్లాడాలి.ఆనాడు కేంద్రం కోటా ఇవ్వనప్పుడు కేసీఆర్ మంత్రులతో సహా ఢిల్లీకి వెళ్లి ధర్నా చేశారు. సన్ ఫ్లవర్, జొన్నలు, శనగలు కేంద్రం కొనకపోయినా రైతులు నష్టపోవద్దని రాష్ట్ర ప్రభుత్వ డబ్బులతోనే కేసీఆర్ కొనుగోలు చేశారు. ఇప్పుడు రెండు నెలలుగా సన్ ఫ్లవర్ కొనకపోవడంతో చెదలు పడుతోంది. కనీసం గన్నీ బ్యాగులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉంది.వానాకాలం వస్తున్నా ఇంతవరకు జీలుగ, జనుము విత్తనాలు, ఎరువుల స్టాక్ రెడీ చేసుకోలేదు. వ్యవసాయం, రైతులు ఈ ప్రభుత్వానికి ప్రాధాన్యతాంశంగానే లేవు.కేంద్రం మూడు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి 3 వేల కోట్ల భారం మోపితే.. రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యాట్ (VAT) పెంచి మరో 2 వేల కోట్ల భారం మోపింది. ఇద్దరూ కలిసి 5 వేల కోట్లు దోచుకుంటూ రైతుల, సామాన్యుల నడ్డి విరుస్తున్నారు. ధర్నాలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ముందు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 27% వ్యాట్ ను 10%కి తగ్గించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి.బక్రీద్ పండుగ వస్తుండటంతో లారీ డ్రైవర్లు దొరకరు. కాబట్టి ప్రభుత్వం వారం రోజుల పాటు ఇసుక తవ్వకాలను, రవాణాను ఆపివేసి.. వేలాదిగా ఉన్న ఆ ఇసుక లారీలను, ఆర్టీఏ అధికారులను వడ్ల రవాణాకు కేటాయించాలి.ప్రభుత్వానికి రైతులు ముఖ్యమా? ఇసుక మీద వచ్చే ఆదాయం ముఖ్యమా? తేల్చుకోవాలి అని ప్రభుత్వన్ని ప్రశ్నించారు.ఇట్టి కార్యక్రమంలో రాధాకృష్ణశర్మ, కూర మాణిక్య రెడ్డి, కాముని శ్రీనివాస్, పిన్నింటి అభిరెడ్డి, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కీసరి పాపయ్య, ములకల కనకరాజు, వెంకట్రెడ్డి, శ్రీహరి యాదవ్, యాట యాదయ్య, గుండెల్లి వేణు, ధర్మాజీపేట తిరుపతిరెడ్డి, కర్నే కన్నా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మన్నే ఆనంద్, మధుసూదన్ రెడ్డి, ఎదుల రాజి రెడ్డి తదితరులు ఉన్నారు.

## రైతు సమస్యలపై కనీస చిత్తశుద్ధి కూడా కనిపించడం లేదు



**జనసైన్యం సిటి**

రాత్రి కురిసిన అకాల భారీ వర్షాలకు అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారని మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ఆవేదన వ్యక్తం చేశారు. తడిసి ముద్దయిన వరి వడ్లు, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటలను పరిశీలించిన ఆయన, రైతుల కష్టాలు చూస్తుంటే హృదయం కలిచివేస్తోందన్నారు. ఏడాది పొడవునా కష్టపడి, అప్పులు చేసి పంటలు సాగు చేసిన రైతుల ఆశలు ఒక్క రాత్రిలోనే నీటిలో కలిసిపోయాయని అన్నారు.రైతు పొలంలో చెమటోడ్చి పండించిన ధాన్యం వర్షాలకు తడిసి పాడైపోతుంటే ప్రభుత్వం మాత్రం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. రైతు కష్టాన్ని అర్థం చేసుకునే పరిస్థితి ఈ ప్రభుత్వానికి లేదని, రైతు సమస్యలపై కనీస చిత్తశుద్ధి కూడా కనిపించడం లేదన్నారు. మార్కెట్ యార్డుల్లో తడిసిన వరి ధాన్యాన్ని, మొక్కజొన్నను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

అన్నదాత ఆత్మస్థైర్యం కోల్పోయే పరిస్థితులు తీసుకురావద్దని, ప్రతి రైతుకు వెంటనే నష్టపరిహారం అందించి ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరారు. రైతు బతికితేనే దేశం బతుకుతుందని, రైతు కష్టాన్ని గౌరవించని ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హెచ్చరించారు.

# త్యాగోత్సవం బక్రీద్



ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్

ఒకప్పుడు జనసంచారమే లేని ఎడారి ప్రాంతమది. ఈనాడు దైవాను గ్రహంతో నిత్యనూతనంగా కళకళలాడుతూ యావత్ ప్రపంచ ముస్లిం సమాజానికి పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది. అక్కడ జరిగే హజ్ ఆరాధ నకు, ముస్లిం సమాజం జరుపుకునే ఈదుల్ అజ్ హా పండుగకు అవినా భావ సంబంధం ఉంది. ఈ పండుగకు, హజ్, ఖుర్బానీలకు మూలకా రణం హజ్రత్ ఇబ్రాహీం (అ). ఇబ్రాహీం (అ) గొప్ప దైవప్రవక్త. తన పూర్తిజీవితం ద్వారా దైవప్రసన్నతకు మించిన కార్యం మరొకటి లేదని నిరూపించిన త్యాగధనుడు.

**రుజుమార్గం పట్ల దైవం ప్రసన్నుడయ్యాడు.'నా ప్రియ ప్రవక్తా**

ఒకరోజు ఇబ్రాహీం ప్రవక్త తన చిన్నారి తనయుడు ఇస్మాయిల్ గొంతుకోస్తున్నట్లు కలగన్నారు. ఇది దైవాజ్ఞగా భావించి, తనయునితో సంప్రదించారు. తండ్రికి దగ్గ కొడుకు మరేమీ ఆలో చించకుండా త్యాగానికి సిద్ధమయ్యాడు. వెంటనే ఇబ్రాహీం (అ) తనయుని మెడపై కత్తి పెట్టి 'జుబహ్' చెయ్యడానికి ఉపక్రమించారు. దీంతో ఆ త్యాగధనుల ఇబ్రాహీం! నువ్వుకలను నిజం చేసి చూపించావు. నా పరీక్షలో మీరు సంపూర్ణంగా నెగ్గారు. ఇక భౌతిక చర్యగా



మిగిలిపోయిన బలి తతం గంతో నాకు నిమిత్తం లేదు. మీరిప్పుడు సంపూర్ణవిశ్వాసులు. మీ త్యాగానికి గుర్తింపుగా స్వర్గం నుండి ఒక దుంబాను పంపుతున్నాను' అని పలికింది దైవవాణి. వెంటనే ఇస్మాయిల్ స్థానంలో ప్రత్యక్షమైన పొట్టేలును జబహ్ చేశారు ఇబ్రాహీం (అ). నేడు ముస్లిం సమాజం జరు పుకుంటున్న బక్రీద్ పండుగ ఆ మహనీయుల త్యాగస్మరణే. స్తోమత కలిగినవారు హజ్ యాత్రకు వెళతారు. లేనివారు ఇళ్ళవద్దనే పండుగ జరుపుకొని, ఖుర్బానీలు ఇస్తారు. ఆ స్తోమత కూడా లేనివారికి దైవం రెండు రకతుల నమాజు ద్వారా హజ్, ఖుర్బానీల పుణ్యఫలాన్ని ప్రసా దిస్తాడు. కనుక ఇబ్రాహీం, ఇస్మాయిల్ గార్ల స్ఫూర్తిని అందిపుచ్చుకొని త్యాగం, సహనం, పరోపకారం లాంటి సుగుణాలను మనసులో ప్రతి ష్ఠించుకోవాలి. సాటివారి కోసం ఎంతోకొంత త్యాగం చేసే గుణాన్ని అలవరచుకోవాలి. ఈ భావాన్ని మానవుల్లో జనింపజేయడమే ఈదుల్ అజ్ హా పర్వదిన పరమార్థం.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా




**జనసైన్యం సిటి**

జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు

జిల్లా కేంద్రంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న వేడుకలకు సీటింగ్ ఏర్పాట్లు, ఇతర అన్ని కార్యక్రమాలు ప్రోటోకాల్‌కు అనుగుణంగా పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలందరికీ తగిన వసతులు సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు.జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, నిర్వహణపై కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం సాయంత్రం జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రతిబింబించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెంచే విధంగా ప్రత్యేక ప్రదర్శనలు, సమాచార కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఫైర్ శాఖ, సఖి, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, మెప్మా, వ్యవసాయ శాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, విద్యుత్ శాఖ తదితర అంశాలకు సంబంధించి ప్రత్యేక థీమ్ ఆధారిత స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామ స్థాయిలో కూడా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను ఆవిర్భావ వేడుకల్లో ప్రదర్శించాలని, ఆస్తులు, రుణాల పంపిణీ సర్టిఫికెట్లు, స్వశక్తి మహిళలకు బ్యాంకు లింకేజీల పంపిణీ వంటి కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆహ్వానితులందరికీ ఆహ్వానాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి ఆర్డిఓ మహేశ్వర్ డిసిపి వెంకటరమణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి డిపిఓ జగదీశ్వర్ మెప్మా పీడీ స్వరూప రాణి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి డి ఆర్ డి ఓ గీత వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి బీసీడీవో అనిల్ ప్రకాష్, పలువురు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నగర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ



**జనసైన్యం సిటి**
గణేష్ నగర్ లోని సిరి ఫంక్షన్ హాల్ లో 57 వ డివిజన్ పరిధిలోని మహిళా సంఘాల జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశంలో మహిళా సంఘం సభ్యులకు ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ చీరలను గౌరవ కార్పొరేటర్ కొలిపాక రమ్యశ్రీ - శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జూ సునీత గారు ,RP లు జ్యోతి ,శంకరమ్మ మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కూలిన రాజులు వారి బురుజులు!?

చచకూలిన రాజులు
వారి బురుజులు!? గా
పాలకులు ప్రతిపక్షాలపై'
ప్రతి పక్షాలు పాలకులపై
ఎన్ని విమర్శలు చేసినా
పసలేని ప్రతి విమర్శలు చేసినా
అవి అన్ని మీకు ప్రీతి పాత్రమే
మీరు వాయువుకు వారసులుగా
ఏ ఎండకా గొడుగుగా
వరుదలో వరదై మురికిన ముర్కై
పారే ఆ" అ" పవిత్ర కల్మష
కాసారాలన
గోడమీది పిల్లులుగా
ఎప్పుడు పునీతులు మీరే కద!
ఏ కుర్చిన కూసున్నా
" ఏడున్నా దొందు దుందే కద!
ఉట్టికి స్వర్గానికి అందని
దుందుడుకు తనమే మీది
ఓటర్లుగా మమ్ము మెప్పింపగ
ఊకదంపుడు మాటలతో
ఎప్పుడు ఎవరు
ఏ పార్టీకి పోతరో తెలువది కాబట్టి
కంటి తుడుపు ప్రసంగాలతో
కట్టి పెట్టే ప్రయత్నమే గాని
ఏడ గట్టి తనం ఉండదు
గాగ్గ గూగ్గి గుగ్గే.. మనస్సును బట్టి
మొగ్గే మార్గదర్శకులు మీరే..
అదే ఒక సామాన్యుడు
ఆకలి అయినోడు
అన్ని గమనించి
అసలు విషయం విప్పి చెప్పినోడు
సకల శాస్త్ర పారంగుతులై
మాట్లాడే మేధావులు
మా నాయకులుగా
మీ పైన ఓ విశ్లేషనగా
ఏదైనా మాట్లాడితే
ఇంతగా ఉచ్చపోసుకుని
ఎందుకు మీ బజంత్రి గాళ్లను
ఇలా కేసులతో ఉసిగొల్పుతరు
వారి అభిమానులుగా
ప్రభుబక్తిన ఇన్ని కేసుల పరంపరను కొనసాగించి
భయపెట్ట చూస్తరు
ఏందిరా ఇది"నిజమే ఈడ
పరాన్న బుక్కులెవరు
పార్టికో పత్రిక బెట్టుకుంటె తప్పులేదు
మీ ఇంటికి ఎంత బాక ఊదితె
అంత నష్టం లేదు
అవన్ని మీ ఆడ పడుచులు
ప్రచార ప్రారబ్దం ఇచ్చి
దండం పెట్టుకోండి తప్పు లేదు
ఏదో సోషల్ మిడియాగానో
ఇంటికో యూట్యూబు గానో
వారివారి హక్కులలో
వారు ఉన్నాక
ఎవరిని కట్టేస్తరు ఎవరి ఆట కట్టిస్తరు
మీరే జాగ్రత్తగా ఉంటే పోలా!?
ముందుగ ఎవరికి వారే
మైకు దొరికిన కాడ
తాగుబోతోడు ఊగినట్లు
ఊగకుండా నోరు జారకుండ
ఒంటిన గుడ్డలు ఊడకుండా ఉంటె
మిమ్మల్ని ఎవరేమంటరు
మీ జోలికి ఎవరు వస్తరు
మైకుల వేదికలు కనబడగానే
పగటి వేషాలు
ఈవంట్లు అనగానే
రాత్రికి రాత్రి గూడు పుటానీలు
చంపిన కాడ చచ్చినకాడ
వెక్కెక్కి ఏడ్చే గుడ్డి కొంగలు మీరు
ఎండిన నీటి ఒడ్డున
తపస్సు చేసే ముసళ్లు మీరు
మీదే రాజ్యం బోజ్యం కద
భయం ఎందుకు
మీ ఎనుక మీపార్టీల క్రింద
ఊడిగం చేసే గుంటనక్కలు
వాటికి కొమ్ముకాసే తోడేళ్ల
గురించి మాట్లాడితే ఏడుపు ఎందుకు
పేరుగల్ల పెద్దొల్ల ఫోటోలు
వారి వేషాలన వెడ్డింగ్ షోలు
ఎందుకు మీ ఇజ్జత్ మీరే తీసుకుంటరు
మీ నిజం ఇజం దాపితే
దాగుతదా ఏందీ.?
ఈ కథను ఇప్పి చెప్పే
డైరెక్టర్లు మీ చుట్టే ఉంటరు
మిమ్మల్నే హీరోలను చేసి
బాక్సాఫీసు ముందు
వారే బొల్తా కొట్టిస్తరు
ఏ సినిమా పూర్తిగా నిలువలే
ఏ చరిత్రైన మీ ఒక్క
అభిమానులతోనే రక్తి గట్టదు
జ్ఞానుల విశ్లేషణలోనే
మీరంత హంసలైతరు..
నిజమైతే ఓకే అబద్ధం అయితే
ఇంకా ఓకే... కూలిన రాజులు
వారి బురుజులే మనకు సాక్షం..
మారండి మనిషిగా
మంచి మనస్సున్న నాయకుడిగా
ఇంకో విషయం ప ప్రధమ
పరాన్నజీవి నీవేనేమో!?

యుగంధర్ జనగాని

# బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా





**జనసైన్యం సిటి**
జిల్లాలో గురువారం జరగనున్న బక్రీద్ పర్వదినాన్ని ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బక్రీద్ పండుగ ఏర్పాట్లపై మున్సిపల్, పోలీస్, పశుసంవర్ధక శాఖల అధికారులతో బుధవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. పండుగ సందర్భంగా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, నియమ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా స్లాటర్ హౌస్‌ల వద్ద అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.స్లాటర్ హౌస్‌ల నుంచి వెలువడే వ్యర్థాలను నిబంధనల ప్రకారం సక్రమంగా డంపింగ్ యార్డులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆవులు, దూడల వధ పూర్తిగా నిషేధమని, దీనిపై అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.
చెక్‌పోస్టుల వద్ద పోలీసులు, సంబంధిత శాఖ అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహించాలని, నిబంధనల ఉల్లంఘనకు అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే స్లాటర్ హౌస్‌ల వద్ద మున్సిపల్, పశు సంవర్ధక శాఖలతో పాటు ఇతర శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు వేడుకలు నిర్వహించుకునేలా అన్ని చర్యలు తీసుకుంటామని, ఆవులు, దూడల అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.
ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, డీపీవో జగదీశ్వర్, జిల్లా పశువైద్యాధికారి లింగారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గాలి వాన భీభత్సం సహాయక చర్యలు చేపట్టిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**జనసైన్యం సిటి**
కరీంనగర్‌లో అకాల వర్షాల మరియు గాలుల ప్రభావం – క్షేత్రస్థాయిలో పర్యటించి సహాయక చర్యలు చేపట్టిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు.నగరంలో కురుస్తున్న అకాల వర్షాలు మరియు భారీ గాలుల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ (మాజీ మేయర్) యాదగిరి సునీల్ రావు నేడు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా, 42వ డివిజన్, కాశ్మీర్ గడ్డ, గోదాం రోడ్, కలెక్టరేట్ రోడ్ మరియు జెడ్.పి క్వార్టర్స్ పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. వర్షాల ధాటికి కూలిన చెట్ల వల్ల రాకపోకలకు ఆటంకం కలగకుండా, అధికారులతో మాట్లాడి వెంటనే వాటిని తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా, జెడ్.పి. క్వార్టర్స్‌లోని వృద్ధుల సంరక్షణ కేంద్రం (Old Age Care Center) వద్ద భారీ వృక్షం కూలి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన యాదగిరి సునీల్ రావు , అక్కడికి చేరుకుని చెట్లను తొలగించడమే కాకుండా, విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం అయ్యేలా అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ, "ప్రస్తుతం పాఠశాలలకు సెలవులు ఉన్నందున పిల్లలు బయట ఆడుకునే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో కూడా అకాల వర్షాలు మరియు భారీ గాలులు వీచే సూచనలు ఉన్నందున, తల్లిదండ్రులు పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ప్రమాదకరమైన చెట్ల కింద లేదా పాతబడిన గోడల వద్ద ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడంలో నగర పాలక సంస్థ సిబ్బందితో కలిసి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎక్కడైనా ప్రజలకు ఇబ్బంది జరిగిన మున్సిపల్ సిబ్బంది 24/7 అందుబాటులో ఉంటారని సంబంధిత కార్పొరేటర్లకు లేదా అధికారులకు ఏదైనా ఇబ్బంది వస్తే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ తొలగింపులో మున్సిపల్ డి.ఆర్.ఎఫ్ సిబ్బంది, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది,ట్రాన్స్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# గ్రామాల అభివృద్ధికి తోడ్పాటును అందించండి




గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పాటు అందించి ప్రత్యేక నిధులు కేటాయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపే విధంగా కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ ను అక్కన పేట బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ లు బుధవారం మినిస్టర్ క్వార్టర్స్ లో కలిశారు.అనంతరం అక్కన్నపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు భూక్య కృష్ణ నాయక్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్నటువంటి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని అంతే తప్ప వీరిలో వేరే ఉద్దేశం లేదని ఆయన అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం తోడ్పాటు అందించాలని, గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలనే ఉద్దేశంతోటి మంత్రి ని కలవడం జరిగిందని,అనేక గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంగన్వాడి సెంటర్లకు కూడా పక్కా భవనాలు లేక పిల్లలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అటు తండాలలో కూడా రోడ్ల సౌకర్యం సరిగ్గా లేదని వాటికి కూడా నిదులు కేటాయించాలని అన్ని విధాలుగా నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే గ్రామాలలో ఉన్న సమస్యలు తీర్చినట్లయితే మరింత ముందుకు వెళ్లే వీలుంటుందని అందుకు రాష్ట్ర మంత్రి పొన్నం ను కలవడం జరిగిందని కృష్ణ నాయక్ అన్నారు దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించాడని అభివృద్ధికి తోడ్పాటు అందిస్తారని హామీ ఇచ్చినట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కట్కూర్ సర్పంచ్ బాలరాజు, జనగాం సర్పంచ్ బొడ్డు ఈశ్వర్,కేశవ్ నాయక్ తండా సర్పంచ్ లావుడియా సులోచన దేవన్ నాయక్,మాలోతు మనీ కనుక నాయక్ తదితరులు పాల్గొన్నారు.